సంపుటి : 18
సంచిక : 172
Vol : 18
Issue : 172
RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044
వరంగల్, శుక్రవారం 4 సెప్టెంబర్ 2026
Warangal, Friday 4 September 2026
పేజీలు : 08
వెల రూ : 4-00
Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



## బిడ్డ కోసం బిగ్ రిస్క్

2లో

- కొండా రాజకీయ జీవితంపై కూతురు ఎఫెక్ట్
- కూతురు వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది..
- సుస్మిత రాజకీయ భవిష్యత్ రక్షణవైపే దృష్టి
- కొండా దంపతుల సాహసాలు...

## రేవంత్ మార్క్ ఆపరేషన్

## కూలిన 'కొండ'

- సురేఖతో పాటు చిన్నారెడ్డి ఔట్
- కేబినేట్ నుంచి తొలగిస్తూ గవర్నర్‌కు సీఎం లేఖ
- వేడెక్కిన తెలంగాణ రాజకీయాలు
- కాంగ్రెస్‌లో సంచలన ప్రక్షాళన
- ఇద్దరిపై వేటు... ముగ్గురికి ఛాన్స్
- త్వరలో సురేఖ స్థానంలో మరో బీసీ మహిళకు మంత్రిగా అవకాశం

2వ పేజీలో..

## అందరితో వైరం

- నిత్యం వివాదాలతో కొండా సహవాసం..
- నాడు జగన్, కేటీఆర్, రోశయ్యలతో లొల్లి
- నేడు సీఎం రేవంత్‌తోనూ అదేతీరు
- కాంగ్రెస్ నుంచి వైసీపీ, బీఆర్ఎస్‌కు జంప్... తిరిగి కాంగ్రెస్‌లోకి

వివాదలతో రాజకీయంగా నష్టం...



2లో

## అధిష్టానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారు..

- నన్ను తొలగించకుంటే తానే వెళ్లిపోతానని బెదిరించారు
- సీఎం ఒత్తిడితోనే నాపై చర్యలు
- నాపై బర్తరఫ్ నిర్ణయం చెల్లదు...
- కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

2వ పేజీలో..

## తాటి..కొండా



- కొండా బర్తరఫ్ వేళ కొత్త చర్చ
- నాటి బీఆర్ఎస్‌లో రాజయ్య... నేడు కాంగ్రెస్‌లో సురేఖల మధ్య పోలిక
- ఇద్దరూ ఓరుగల్లు నేతలే...



## దేవాదాయ శాఖకు శాపం!

- అనేక మంది నేతలకు రాజకీయ పతనం...
- సురేఖ విషయంలోనూ వెంటాడిన సెంటిమెంట్?

2లో

## హస్తం పద్మశాలి పాలి'ట్రిక్స్'

- సురేఖ ఊస్ట్.. సుధారాణికి పోస్ట్....
- సుధారానికి అనూహ్యంగా కలిసివస్తున్న అవకాశాలు...
- కుడా చైర్మన్‌గా నియామకం...
- నష్టం నుంచి ఉపశమనం దిశగా కాంగ్రెస్ ఆలోచన

2లో



## అక్రమ కట్టడంపై అధికారుల కొరడా!

- వార్తా కథనంతో కదిలిన యంత్రాంగం..
- నిర్మాణదారుడికి నోటీసులు
- "నోటీసులతో సరిపెడతారా? కఠిన చర్యలు ఎప్పుడు?"
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణంపై ఇకనైనా పూర్తిస్థాయి చర్యలు ఉంటాయా?



**మణుగూరు సెప్టెంబర్ 3 ( పీపుల్స్ డైరీ )** : మణుగూరు ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న భవన నిర్మాణంపై వెలువడిన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. నిర్మాణంపై దృష్టి సారించిన సంబంధిత అధికారులు భవన నిర్మాణదారుడికి నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అనుమతులు, నిర్మాణ నిబంధనలు, సంబంధిత శాఖల అనుమతులపై పలు ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో ఈ వ్యవహారం అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో స్పందించి నోటీసులు జారీ చేశారు. దీంతో ఇప్పటివరకు సాగుతున్న నిర్మాణంపై అధికారికంగా చర్యల ప్రక్రియ ప్రారంభమైనట్లయింది. అయితే నోటీసులు జారీ చేయడంతోనే కథ ముగిసిందా? లేక నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు కూడా ఉంటాయా? అనేది ఇప్పుడు అసలు ప్రశ్నగా (మిగతా 11లో..)

## ఇక బడి విద్యార్థుల వివరాలు డిజిటలైజేషన్..

### అపార్ నమోదుపై విద్యాశాఖ ఫోకస్!



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (పీపుల్స్‌డైరీ)** : విద్యార్థి వివరాలు ఒకసారి డిజిటల్‌గా నమోదైతే.. భవిష్యత్తులో అతడి విద్యకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడం మరింత సులభం కానుంది. ఆధార్ ద్వారా విద్యార్థి గుర్తింపును నిర్ధారించడంతో పాటు, అపార్ ద్వారా విద్యార్థి చదువు, మార్కులు, ప్రతిభ, సాధించిన పురస్కారాలు వంటి విద్యా వివరాలను ఒకేచోట అందుబాటులో ఉంచే అవకాశం ఉంటుంది. విద్యార్థుల వివరాలను నమోదు చేయడంలో ప్రధానంగా మూడు అంశాలపై అధికారులు దృష్టి పెట్టారు. మొదటిది.. పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలను యూడైస్‌లో సరిగ్గా నమోదు చేయడం. విద్యార్థి పేరు, తల్లిదండ్రుల వివరాలు తదితర సమాచారం తప్పులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పదో తరగతి పరీక్షలకు ముందు హాల్‌టికెట్ వివరాలను తల్లిదండ్రులు పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశం ఉంటుంది. రెండోది.. అపార్ నమోదు. (మిగతా 11లో...)

## డిటోనేటర్లు కలకలం

- మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ వేళ మరో సంచలనం
- బొల్లారం ఆర్మీ క్యాంపు సమీపంలో భారీగా డిటోనేటర్లు..
- ఆర్మీ ప్రాంతంలో భద్రతపై కలకలం
- రంగంలోకి బాంబ్ స్క్వాడ్

**పీపుల్స్‌డైరీ- హైదరాబాద్ :** హైదరాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ ఘటనపైదర్యాప్తు కొనసాగుతుండగానే అదే ప్రాంతంలో డిటోనేటర్లు లభించడం కలకలం రేపింది. ఫైరింగ్ రేంజ్ వెనుక గోడ సమీపంలో ప్లాస్టిక్ బకెట్‌లో 8 బండిల్స్‌గా ఉన్న మొత్తం 160 ఎలక్ట్రికల్ డిటోనేటర్లను ఆర్మీ సిబ్బంది గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని వాటిని పరిశీలించారు. మల్కాజిగిరి బాంబ్ డిస్పోజల్ టీమ్ సూచనల మేరకు డిటోనేటర్లను భద్రపరిచినట్లు సమాచారం. వాటిని అక్కడ ఎవరు వదిలివెళ్లారు ? ఏదైనా పనిలో భాగంగా అక్కడికి తీసుకొచ్చారా ? లేక ఇతర ప్రాంతం నుంచి తరలించి అక్కడ పడేశారా ? అనే కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. లభ్యమైన డిటోనేటర్ల విలువ సుమారు రూ.32 వేల వరకు ఉంటుందని అంచనా. కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఉన్న ఆర్మీ పరిధిలోని (మిగతా 11లో)

## ట్రంప్‌కు భారత్ భారీ ఝలక్..!



11లో

డీల్ కావాలంటే కండిషన్లు ఇవే..!

# రేవంత్ మార్క్ ఆపరేషన్!

## కూలిన 'కొండ'

- సురేఖతో పాటు చిన్నారెడ్డి ఔట్
- కేబినేట్ నుంచి తొలగిస్తూ గవర్నర్‌కు సీఎం లేఖ
- వేడెక్కిన తెలంగాణ రాజకీయాలు
- కాంగ్రెస్‌లో సంచలన ప్రక్షాళన
- ఇద్దరిపై వేటు... ముగ్గురికి ఛాన్స్
- త్వరలో సురేఖ స్థానంలో మరో బీసీ మహిళకు మంత్రిగా అవకాశం

వల్లంపట్ల క్రిష్ణాకర్ (నెట్‌వర్క్ ఇన్‌చార్జి)

తెలంగాణ ప్రభుత్వంలో సంచలనాలు నమోదు అవుతున్నాయి. కొద్ది రోజులుగా చర్చ గా మారిన కొండా సురేఖ.. చిన్నారెడ్డి పైన వేటు పడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసారు. చిన్నారెడ్డిని పదవి నుంచి తప్పించారు. వీరి స్థానంలో నియామకాలు పూర్తి చేసారు. కొండా సురేఖ బీసీ కార్డు తెర పైకి తెచ్చిన వేళ.. చిన్నారెడ్డి పైనా వెంటనే వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొత్త నియామకాల పైనా పార్టీలో చర్చ మొదలైంది. సీఎం రేవంత్ తాను అనుకున్నదే చేసారు. తన పైన కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలను సీఎం సీరియస్‌గా తీసుకున్నట్లు అవగతమవుతోంది. కొండా సురేఖ తన కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోవటంపై ఆగ్రహం తో ఉన్నారు. దీంతో.. పలువురు ఎమ్మెల్యేలు రేవంత్ కు మద్దతుగా సురేఖ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కాగా.. తరువాత చేసుకున్న పరిణామాలతో కొండా సురేఖ ఢిల్లీలో పార్టీ పెద్ద లతో చర్చలు చేసారు. ఢిల్లీ వేదికగా తన పైన చర్యలు తీసుకోవాలంటే ముందుగా రేవంత్ పైన చర్య లు తీసుకోవాలని డిమాండ్ తో పాటుగా.. కేబినెట్ మంత్రుల పైనా ఆరోపణలు గుప్పించారు. ఇక, ఈ వ్యాఖ్యలతో సురేఖ ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డిని పదవి నుంచి తప్పించారు. తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ పదవి నుంచి ఆయన్ను తప్పించారు.

కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానం లో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటం తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

# అందరితో వైరం...

- నిత్యం వివాదాలతో కొండా సహవాసం..
- నాడు జగన్, కేటీఆర్, రోశయ్యలతో లొల్లి
- నేడు సీఎం రేవంత్‌తోనూ అదేతీరు
- కాంగ్రెస్ నుంచి వైసీపీ, బీఆర్ఎస్‌కు జంప్... తిరిగి కాంగ్రెస్‌లోకి
- వివాదలతో రాజకీయంగా నష్టం...



కొండపర్తి కిరణ్ (ప్రధాన ప్రతినిధి) : కొండా సురేఖ. వివాదాలకు కేరాఫ్ అడ్రస్. సీనియర్ రాజకీయ నాయకురాలే అయినా.. వివాదాల కారణంగా పదవులు కోల్పోయారు. పలు పార్టీలు మారారు. రెండు సార్లు మంత్రిగా ఉంటూనే మధ్య లోనే వదులు కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్, వైసీపీ, బీఆర్ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చారు. నాడు రోశయ్య నుంచి నేడు రేవంత్ వరకు అందరితోనూ వివాదాలు కొనసాగించారు. జగన్, కేటీఆర్ కోసం పని చేసి వారితోనూ వైరం పెంచుకున్నారు. ఫలితంగా రాజకీయంగా ప్రతీ సందర్భం లోనూ నష్టపోతున్నారు.

కాంగ్రెస్ లో వైఎస్ హయాంలో తొలి సారి మంత్రి అయ్యారు. 2009 ఎన్నికల్లో గెలిచిన సురేఖకు వైఎస్ మంత్రి పదవి ఇచ్చారు. వైఎస్ మరణం తరువాత జగన్‌కు మద్దతుగా నిలిచారు. రోశయ్య సీఎంగా ఉండగా తాను మంత్రిగా పని చేయలేనంటూ.. జగన్‌ను సీఎం చేయాలనే డిమాండ్ తో 2009 అక్టోబర్ 29న అప్పటి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి కొండా సురేఖ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తరువాత జగన్ తో కలిసి ఆయన పార్టీ కోసం పని చేసారు. 2012లో పరకాల నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె, టీఆర్ఎస్ అభ్యర్థి మొలుగూరి బిక్షపతి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.

కొంతకాలం జగన్ పక్షాన నలిచిన కొండా దంపతులు, రాష్ట్ర విభజన తరువాత జగన్ పైన విమర్శలు చేసి టీఆర్ఎస్‌లో చేరారు. కొద్దిరోజుల్లోనే బీఆర్ఎస్‌తో లొల్లి పెట్టుకుని తిరిగి 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తిరిగి మంత్రి పదవి దక్కించుకున్నారు. కాగా.. మంత్రిగా ఉంటూ కేటీఆర్ వ్యక్తిగత జీవితంపై, టాలీవుడ్ నటుల విడాకులపై కొన్ని వివాదాస్పద మరియు అసభ్యకర ఆరోపణలు చేశారు. నటుడు నాగార్జున కుటుంబం కూడా పరువునష్టం దావా వేసింది. ఇక.. ఇప్పుడు కుమార్తె సీఎం రేవంత్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండించలేని పరిస్థితుల్లో కుమార్తెకు మద్దతుగా నిలుస్తూ.. రేవంత్ పైన చేసిన సంచలన ఆరోపణలతో ఏకంగా మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయ్యారు. ఇక.. ఇప్పుడు రాజకీయంగా ఏం చేయబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# బిడ్డ కోసం బిగ్ రిస్క్!

- కొండా రాజకీయ జీవితంపై కూతురు ఎఫెక్ట్
- కూతురు వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్తితి మరోలా ఉండేది...
- సుస్మిత రాజకీయ భవిష్యత్ రక్షణవైపే దృష్టి
- కొండా దంపతుల సాహసాలు...

వల్లంపట్ల క్రిష్ణాకర్ (నెట్‌వర్క్ ఇన్‌చార్జి)

చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్ఠానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది.

సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. కూతురు వ్యాఖ్యలను ఖండించని కొండా కపుల్ అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు.

కూతురి రాజకీయ భవిష్యత్తును రక్షించుకునేందుకు చివరకు వారి రాజకీయ జీవితాన్నే పణంగా పెట్టారు. సీఎం రేవంత్ తో పాటు, రేవంత్ క్యాబినెట్ లో బలమైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి వారిపై ఆరోపణలు చేసి అధిష్ఠానం వద్దే ధిక్కార స్వరం వినిపించారు. ఫలితంగా పార్టీ నుండి బయటకు వచ్చే పరిస్థితి తెచ్చుకున్నారు. ఇదంతా కూతురి రాజకీయ భవితవ్యం కోసమే చేసినట్టు భావిస్తున్నారు.



# తాటి.. కొండా

- కొండా బర్తరఫ్ వేళ కొత్త చర్చ
- నాటి బీఆర్ఎస్‌లో రాజయ్య... నేడు కాంగ్రెస్‌లో సురేఖల మధ్య పోలిక
- వరంగల్ నేతలపై బర్తరఫ్ కత్తి

పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేబినెట్ నుంచి మంత్రులను తొలగించిన ఘటనలు రాష్ట్రంలో చర్చనీయాంశం అవుతున్నాయి. ఇప్పటివరకు అత్యంత అవమానకర రీతిలో జరిగిన బర్తరఫ్‌ల్లో తాటికొండ రాజయ్య, కొండా సురేఖ ఇద్దరి పేర్లు ప్రముఖంగా నిలుస్తున్నాయి. ఇద్దరూ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలే కావటంతో ఓరుగల్లులో చర్చ జరుగుతుంది.

2014లో తెలంగాణ అవతరణతో కేసీఆర్ ప్రభుత్వంలో తొలి డిప్యూటీ సీఎంగా, వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాటికొండ రాజయ్యను 2015 జనవరి 25న అకస్మాత్తుగా బర్తరఫ్ చేశారు. స్వైన్ ఫ్లూ నిర్వహణలో లోపాలు, ఆరోగ్య శాఖలో అవినీతి ఆరోపణలు కారణంగా చూపించినా, ఆ తొలగింపు విధానం అత్యంత అవమానకరంగా జరిగిందని చర్చ సాగింది. వరంగల్ ప్రాంతం నుంచి ఇచ్చిన డిప్యూటీ సీఎంను ఒక్కసారిగా పక్కన పెట్టడం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద సంచలనం సృష్టించింది.

ఇప్పుడు అదే వరంగల్ నుంచి వచ్చిన మరో నాయకురాలు కొండా సురేఖపై ఇదే తరహా చర్చ జరుగుతోంది. దేవాదాయ, అటవీ శాఖ మంత్రిగా ఉన్న ఆమెను వివరణ తీసుకోకుండా బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కూతురు కొండా సుస్మిత వ్యాఖ్యలు, పార్టీలో అంతర్గత వివాదాలు కారణంగా చూపించినా, ఆమె ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ "నా బర్తరఫ్ చెల్లదు" అంటూ బహిరంగంగా స్పందించారు.



# దేవాదాయ శాఖకు శాపం?

- అనేక మంది నేతలకు రాజకీయ పతనం...
- సురేఖ విషయంలోనూ వెంటాడిన సెంటిమెంట్

శ్రీగాధ నర్సింహారావు-పీపుల్స్‌డైరీ డెస్క్ : : ఉమ్మడి ఏపీ నుంచి ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయ శాఖ మంత్రులుగా పని చేసిన వారి విషయంలో ఒక సెంటిమెంట్ వెంటాడుతున్నట్టు స్పష్టమవుతోంది. రాష్ట్రంలో దేవాదాయ శాఖ నిర్వహించిన మంత్రి ఆ తరువాత మళ్లీ గెలవరనే సెంటిమెంట్ బలంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఈ సెంటిమెంట్ దాదాపుగా ప్రతీ దేవాదాయ శాఖ మంత్రి విషయంలోనూ నిజమైంది. వైఎస్ సీఎంగా ఉన్న సమయంలో దేవాదాయ శాఖ మంత్రులుగా పని చేసిన ఎం. సత్యనారాయణ రావు, జె. రత్నాకర్ రావు, గాదె వెంకటరెడ్డి పని చేసారు. ఆ తరువాత వారు ఎన్నికలకు దూరం అయ్యారు. ఇక.. కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఆయన కేబినెట్ లో జుపల్లి కృష్ణారావు పని చేసారు. తెలంగాణ కోసం ఆయన రాజీనామా చేసారు. తరువాత సి. రామచంద్రయ్య దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఆ తరువాత రాష్ట్ర విభజన తో ఆయన పార్టీ మారాల్సి వచ్చింది. ఇక, రాష్ట్ర విభజన తరువాత 2014లో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వంలో బీజేపీ నుంచి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా గెలుపొందిన పైడికొండల మాణిక్యాల రావు దేవాదాయ శాఖ మంత్రిగా పని చేసారు. నాడు చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల్లో ఆయన మంత్రి పదవి కోల్పోయారు. ఇక, జగన్ ప్రభుత్వంలో తొలి విడత దేవాదాయ శాఖ మంత్రిగా వెల్లంపల్లి శ్రీనివాసరావు పని చేసారు. ఆ తరువాత మంత్రి పదవి కోల్పోయారు. తాజా ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

మంత్రివర్గ విస్తరణలో భాగంగా తాడేపల్లిగూడెంకు చెందిన కొట్టు సత్యనారాయణ ఉప ముఖ్యమంత్రి హోదాలో కొట్టు సత్యనారాయణ పర్యవేక్షించారు. 2024 ఎన్నికల్లో జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ చేతిలో ఓటమికి గురయ్యారు. తెలంగాణలో కేసీఆర్ హయాంలో దేవాదాయ పర్యవేక్షించిన ఇంద్రకిరణ్ రెడ్డి సైతం రాజకీయంగా దూరంగా ఉంటున్నారు. ఇక, ఇప్పుడు రేవంత్ కేబినెట్ లో కొండా సురేఖ కేబినెట్ నుంచి బర్తరఫ్ అయ్యారు. దీంతో.. దేవాదాయ శాఖ రాజకీయంగా కలిసి రాదనే సెంటిమెంట్ మరోసారి ఇప్పుడు సురేఖ ఎపిసోడ్ తో చర్చగా మారింది.

# హస్తం పద్మశాలి పాలి'ట్రిక్స్'

- సురేఖ ఊస్ట్.. సుధారాణికి పోస్ట్....
- సుధారానికి అనూహ్యంగా కలిసివస్తున్న అవకాశాలు...
- కుడా చైర్మన్‌గా నియామకం...
- నష్టం నుంచి ఉపశమనం దిశగా ఆలోచన

కొండపర్తి కిరణ్ (ప్రధాన ప్రతినిధి) : పద్మశాలి సామాజిక వర్గానికి, బీసీకి చెందిన కొండా సురేఖను మంత్రి పదవి నుండి తప్పిస్తున్న క్రమంలో అదే సామాజిక వర్గానికి, బీసీకి చెందిన మరొక మహిళా నాయకురాలికి లబ్ధి జరిగింది. వరంగల్ జిల్లాకు చెందిన గుండు సుధారాణిని కుడా చైర్మన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కూడా గుండు సుధారాణికి ఇదే తరహాలో అనుకోకుండా అనేక పదవులు వరించాయి.

గుండు సుధారాణి గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో 2002 నుంచి 2004 వరకు టీటీడీ బోర్డు సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహించారు. 2005 నుంచి 2010 వరకు వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో తెలుగుదేశం పార్టీ తరఫున ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. 2010లో రాజ్యసభ సభ్యురాలిగా కూడా ఆమెకు అనుకోకుండా అవకాశం వచ్చింది. ఆమె కూడా ఊహించని విధంగా రాజ్యసభకు చంద్రబాబు అవకాశం ఇచ్చారు. రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికై ఆరేళ్లపాటు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహించారు.

కేసీఆర్ హయాంలో 2021 మేలో గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్‌గా ఎన్నికై ప్రస్తుతం కూడా ఆ పదవిని నిర్వహిస్తున్నారు. 2024లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినా మేయర్ పదవిలో కొనసాగుతోంది. కొండా సురేఖ మంత్రి పదవి నుంచి తప్పుకుంటే అదే వర్గం నుంచి మరో నాయకురాలికి అవకాశం కల్పించాలనే ఒత్తిడి పార్టీలో ఉంటుంది. కాబట్టి ఉమ్మడి వరంగల్‌లో పద్మశాలి సామాజిక వర్గం రాజకీయంగా బలంగా ఉండటం వల్ల కొండా సురేఖను తప్పిస్తూ, గుండు సుధారాణికి కీలక పదవిని అప్పగించారు. వరంగల్ లో పద్మశాలీల నుండి వ్యతిరేకత ఎదురుకాకుండా చెక్ పెట్టారు. ఈ తాజా పరిణామాలు సురేఖ పదవిని ఊస్ట్ చేస్తే గుండు సుధారాణికి కొత్త పోస్ట్ తెచ్చిపెట్టింది.

# అధిష్టానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారు...

- నన్ను తొలగించకుంటే తానే వెళ్లిపోతానని బెదిరించారు
- సీఎం ఒత్తిడితోనే నాపై చర్యలు
- నాపై బర్తరఫ్ నిర్ణయం చెల్లదు...
- కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో : తెలంగాణ కేబినెట్ నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లోపెను సంచలనం రేపుతున్నాయి. తనను మంత్రి పదవి నుంచి తొలగించాలనే ఆలోచన కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదని అనుకుంటున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. తనను బర్తరఫ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీని వీడతానని రేవంత్ రెడ్డి అధిష్ఠానాన్ని బెదిరించారని.. అందుకే తనపై చర్యలు తీసుకున్నారని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. తన బర్తరఫ్ నిర్ణయం చెల్లదని ఆమె స్పష్టం చేశారు. కనీసం తన వివరణ తీసుకోకుండా.. తనతో మాట్లాడకుండా మంత్రి పదవి నుంచి ఎలా తొలగిస్తారని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బర్తరఫ్ నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని కొండా సురేఖ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పటికే తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చానని.. మంత్రిగా తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ తనతో కనీసం మాట్లాడకుండా మంత్రి పదవి నుంచి తొలగించే నిర్ణయం తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న బర్తరఫ్ సర్క్యులర్‌పై కూడా ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. ఆ పత్రంపై సీఎం రేవంత్ రెడ్డి లేదా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంతకాలు లేవని.. ఆమోదముద్ర లేని పత్రానికి చెల్లుబాటు లేదని ఆమె వ్యాఖ్యానించారు.

# ప్రత్యామ్నాయ పంటలపై రేపాక రైతు వేదికలో అవగాహన సదస్సు

- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలపై రేపాక రైతు వేదికలో అవగాహన సదస్సు :
- అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి,




**రేగొండ సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ..** ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు. ఆత్మ భూపాలపల్లి పథకం ఆధ్వర్యంలో రేపాక రైతు వేదికలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి తిరుపతి రైతులకు ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు, కూరగాయల సాగుతో పాటు ఆయిల్‌పామ్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలపై వివరించారు. రేగొండ మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వరి మరియు పత్తి పంటలో చేపట్టవలసిన యాజమాన్య చర్యలు మరియు ముందస్తు వేసంగిలో పెసరు మినుము మరియు మొక్కజొన్న పంటలపై దృష్టి సారించాలని తెలిపారు ఉద్యాన పంటలు, కూరగాయల సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేకంగా వివరించారు. అలాగే ఆయిల్‌పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, సాగు విధానం, మొక్కల ఎంపిక, నిర్వహణ పద్ధతులు, దిగుబడి తదితర అంశాలను రైతులకు వివరించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సా హకాలు, సబ్సిడీలు, ఇతర ప్రభుత్వ పథకాల గురించి కూడా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నా య పంటల సాగు వైపు అడుగులు వేయాలని అధికారులు కోరారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో పంటల ఎంపికలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఆత్మా బి టీ టీ మెంబర్ నడిపెల్లి సంజీవ రావు ఏఈఓ నాగరాజు, ప్రకృతి వ్యవసాయ రైతు జంగిలి కృష్ణమూర్తి మరియు రేపాకపల్లీ రేపాక రైతులు పాల్గొనడం జరిగింది

# రైతుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతుంది..
- కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని ప్రశ్నించడం ప్రతిపక్షంగా మా బాధ్యత..
- ఒక్క దుర్మార్గుడు,ఒక్క అసమర్థ, చాతగాని, ప్రజా వ్యతిరేకి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిండు..
- కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించిన మహనీయుడు కేసీఆర్
- మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు...




**రేగొండ సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ :** రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ సమరభేరి కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ ఢ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారు మరియు శాయంపేట, కొత్తపల్లి గోరి,రేగొండ మండల మరియు భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉ ండగా, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో పనిచేస్తోందని మాజీ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం తప్ప తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొత్తగా ఏమీ అడగడం లేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణలో రైతులకు పెట్టుబడి సహాయం అందించే ఆలోచనను కార్యరూపం దాల్చించిన నాయకుడు కేసీఆర్ అని గండ్ర జ్యోతి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు పెట్టుబడి సాయం అందించి, రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశారని గుర్తు చేశారు. మొదట ఎకరాకు రూ.4 వేల చొప్పున, అనంతరం రూ.5 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించడం ద్వారా రైతులకు భరోసా కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు అధిక మొత్తంలో పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చిందని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని, రైతు కూలీలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని అనేక హామీలు ప్రకటించిందన్నారు. అయితే ఆ హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నప్పటికీ, ఎన్నికల హామీల అమలులో స్పష్టత కనిపించడం లేదని విమర్శించారు. మిగిలిన పదవి కాలంలో హామీలను అమలు చేస్తారా అనే సందేహం ప్రజల్లో నెలకొందని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి, స్పష్టమైన ప్రణాళిక, నిబద్ధత అవసరమని పేర్కొన్నారు.

మాటలతో కాలం వెళ్లదీస్తూ, ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించే రాజకీయాలు చేయడం సరికాదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై కేసీఆర్‌కు స్పష్టమైన ముందుచూపు ఉందన్నారు. తెలంగాణలోని భౌ గోళిక పరిస్థితులు, నీటి వనరులు, వ్యవసాయ అవసరాలను అధ్యయనం చేసి, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను రూపొందించారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమానికి పునాది. రైతు పంట బాగా పండితేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది. మనకు అన్నం పెట్టే రైతునే ఇబ్బందులకు గురిచేస్తే రాష్ట్ర అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది..? అని ప్రశ్నించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులను నిర్లక్ష్యం చేస్తూ కొనసాగితే ప్రజలే తగిన సమయంలో ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన పాలకులు, రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.రాష్ట్రంలో నిర్మించిన సాగునీటి వ్యవస్థలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా నీటి వినియోగం జరుగుతున్న వాస్తవాలను ప్రజలు గమనించాలని ఆమె కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్మించిన ప్రాజెక్టులను రాజకీయ దురుద్దేశాలతో విమర్శించడం ద్వారా ప్రజలకు మేలు జరగదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మంత్రులు, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కంటే అంతర్గత విభేదాలు, వివాదాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ప్రజల్లో ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం పంపులు వెంటనే ప్రారంభించి రైతులకు నీళ్లు అందించాలి..

రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పంపులను తక్షణమే ప్రారంభించి సాగునీటిని అందించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.ప్రకృతి పరిస్థితులు అనుకూలంగా లేని నేపథ్యంలో రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయని అన్నారు. అయితే రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్గారు దూరదృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, కాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి, ఒకప్పుడు కరువు ప్రాంతంగా పేరున్న తెలంగాణను వ్యవసాయ రంగంలో అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ఒకప్పుడు పంజాబ్, హర్యానా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు వరి సాగుకు ప్రసిద్ధి చెందగా, తెలంగాణలో కూడా విస్తారంగా వరి పంటలు పండేలా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాను హాజరైన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ ప్రాజెక్టు నిర్మాణం తెలంగాణ భవిష్యత్తుపై తనకు మరింత విశ్వాసాన్ని కలిగించిందని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా గోదావరి జలాలను వినియోగించుకోవాలని అనేక రాజకీయ పార్టీలు, నాయకులు, ఉద్యమకారులు మాట్లాడి నా, దానిని కార్యరూపంలోకి తీసుకువచ్చిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ప్రాజెక్టులు, చెరువులు, కాలువలను సక్రమంగా నిర్వహించి రైతులకు నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. రైతుల పట్ల నిర్లక్ష్యం కొనసాగితే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతు సంక్షేమం కోసం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులను రాజకీయాలకు అతీతంగా సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు నీరు, విద్యుత్, ఎరువులు సకాలంలో అందించి వ్యవసాయాన్ని కాపాడాలని కోరారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.అనంతరం 420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శన చేస్తూ రేగొండ మండల కేంద్రం నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్ళి రోడ్డు ధర్నా నిర్వహించారు.

# టీ.యూ.సి.ఐ. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

- కారేపల్లి--కామేపల్లి ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు




**సింగరేణి, (కారేపల్లి) సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ):** కారేపల్లి: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ.యూ.సి.ఐ.) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను సెప్టెంబర్ 6వ తేదీన ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు టీ.యూ.సి.ఐ. కారేపల్లి--కామేపల్లి ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు తెలిపారు. ఈ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం కారేపల్లి మండలం మాధారం స్టీల్ ప్లాంట్‌లో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ధరావత్ సక్రు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా, పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా కార్మిక చట్టాలను రూపొందిస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో విప్లవ చైతన్యం కలిగిన కార్మిక వర్గం తమ సమస్యలను చర్చించుకోవడంతో పాటు, హక్కుల పరిరక్షణకు భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే టీ.యూ.సి.ఐ. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో "పెట్టుబడిదారీ సంక్షోభం -- కార్మిక వర్గంపై ప్రభావం" అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు, విద్యావేత్త వి.వి. రమణారావు ప్రసంగించనున్నారు. అలాగే టీ.యూ.సి.ఐ. జాతీయ ఉ పాధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, జి. రామయ్య తదితరులు ప్రసం గించనున్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, తమ హక్కుల సాధనకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని ధరావత్ సక్రు అన్నారు. సెప్టెంబర్ 6న ఖమ్మంలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివ, చందూలాల్, వీరన్న, బిక్కు లాలు, సంతు, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కేటీకే 1వ గని గేట్ మీటింగులో పాల్గొన్న గండ్ర



**భూపాలపల్లి, సెప్టెంబర్ 03 పీపుల్స్ డైరీ :** రేవంత్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. టీబీజికేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భూపాలపల్లి ఏరియా కేటీకే 1వ గనిలో గురువారం ఉదయం నిర్వహించిన గేట్ మీటింగులో గండ్రతో పాటు టీబీజికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు 6 గ్యారంటీలు, అనేక హామీలు ఇచ్చినట్లుగానే కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు.విధుల్లో అనారోగ్యానికి గురైన కార్మికులకు మెడికల్ ఇన్వాలిడేషన్ కల్పించే విషయంలో సరైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. మెడికల్ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని తిరస్కరిస్తూ యధావిధిగా డ్యూటీలు చేయిస్తున్నారని, దాంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఇంకా ప్రభుత్వానికి సమయం ఉందని ఇప్పటికైనా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజికేఎస్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# శంకరపట్నంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన సంబరాలు.



**శంకరపట్నం సెప్టెంబర్ 03 పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించినారు. అనంతరం అంబేద్కర్ కు పూలలు వేసి నివాళులు అర్పించినరు .అంబేద్కర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి టపాసులు కాల్చారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండారి తిరుపతి. టీపీసీసీ సభ్యులు మాజి జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్.మరియు కార్యకర్తలు సినియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ ఇంకుడు గుంత పనులకు శంకుస్థాపన

## ఉపాధి హామీ కూలీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్



**సింగరేణి, (కారేపల్లి) సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని రైతు గలిగా వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రంలో ఫారం పాండ్ (ఇంకుడు గుంత) తవ్వకం పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న ఇంకుడు గుంతల తవ్వకం పనుల్లో కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉ పాధి పొందాలని కోరారు. ప్రతిరోజూ జరుగుతున్న పనులను సద్వినియోగం చేసుకుని కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కేవల్య, ఉపాధి హామీ కూలీలు, రైతు గలిగా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా వారణాసి మౌనిక అంజి



**రేగొండ సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ..** రేగొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా వారణాసి మౌనిక అంజి, ఎన్నికైనట్లు ఫోరం సభ్యులు తెలిపారు. బుధవారం జరిగిన మండల సర్పంచ్ ల సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గౌరవ ధ్యక్షులుగా కే సి రెడ్డి సబితా ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చేరి వీరన్న, ప్రధాన కార్యదర్శిగా మొర్రి సురేష్, కోశాధికారిగా అన్నారపు సువర్ణ, గౌరవ సలహాదారులుగా భూతం రజిత, కార్యవర్గ సభ్యులుగా మామిడి శెట్టి రవీందర్, జమలాపురం మోహన్ రావు, గడ్డే రఘులు ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మౌనిక అంజి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని, సర్పంచ్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు.

# శంకరపట్నం లో బిఆర్ఎస్ సమరభేరి



**శంకరపట్నం:సెప్టెంబర్ :03 పీపుల్స్ డైరీ :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో గురువారం రోజున శంకరపట్నం మండలం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ 1000 రోజులు గడిచినా ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆరోపించారు. మహిళల కు రూ. 2500, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం హామీలను అటుకెక్కిం చారని ఆరోపించారు. గత కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బీమా వంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బిఆర్ఎస్ మండల్ ప్రెసిడెంట్ గంట మహిపాల్ ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు టీవీ బహుకరణ



**కోహెడ సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం కూరెల్ల గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు జెల్ల శంకర్ ఇరవై వేల విలువ గలటీవీబహుకరించాడు, జెల్ల బాలమల్లు క్యారంబోర్డు బహుకరించాడు. . ఈ కార్యక్రమం లో కోహెడ మండల విద్యాధికారి ఆర్.పద్మయ్యమాట్లాడుతూ డిజిటల్ బోధన ద్వారా పిల్లల్లో నైపుణ్యాల సాధన సులభతరం జరుగు తుందని పిల్లలు ఆహ్లాదకరం గా విద్య ను అభ్యసిస్తారని తెలిపారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడుడి.సత్యానంద్ మాట్లాడుతూ కూరెల్ల పాఠశాలకు టీవీ బహుకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారి లక్ష్మి, ఉప సర్పంచ్ తి రుపతి,వార్డు సభ్యులు శ్రీనివాస్, బాబు, సాయికిరణ్,శంకర్ పాఠశాల ఉపాధ్యాయులు జి.రాజమౌళి,బి .శ్రీలత,పి కవిత,బి .సంగీత, సిహెచ్.దివ్య,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం..



## తల్లీబిడ్డ క్షేమం

**రేగొండ సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ..** ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణికి 108 సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం బాలయ్య పల్లి గ్రామానికి చెందిన గుండబోయిన రజిత కు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు ఫోన్ చేయటంతో వెంటనే స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకొని రజితను పరకాల హాస్పిటల్ కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో రజితకు నొప్పులు మరింత ఎక్కువయ్యాయి. పరిస్థితిని గమనించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శంకర్రావు, పైలట్ రవి సహాయంతో అంబులెన్స్‌లోనే డెలివరీ కిట్ ఉపయోగించి ప్రసవం చేశారు. అనంతరం శిశువుకు తగిన పరిచర్యలు చేస్తూ, ఆక్సిజన్ అందిస్తూ సురక్షితంగా పరకాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సకాలంలో స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందికి ఆస్పత్రి వైద్యులు,రజిత కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# భద్రాద్రి జిల్లాలో ఏసీబీ వలలో చిక్కిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్..

## పోడు రైతు భూమి లో ట్రెంచ్(కందకం) కొట్టకుండా ఆపేందుకు రూ 30 వేలు డిమాండ్

**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 3(పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఆళ్లపల్లి మండలం, రామానుజగూడెం పరిధిలోని రాయలంక గ్రామంలో... మధ్యవర్తి ద్వారా రూ. 30 వేలు లంచం తీసుకుంటున్న... కాచనాపల్లి రేంజ్ వలసల బీట్ ఆఫీసర్ రవికుమార్, మధ్యవర్తి సాధిక్ ను ఏసీబీ డి ఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. పోడు రైతు నుంచి అతని భూమి నుంచి కందకం పనులు (ట్రెంచ్) కొట్టకుండా ఉండేందుకు రూ 30 వేలు డిమాండ్ చేశారు దీనికి సంబంధించి ఎఫ్ బి ఓ కు చెందిన మధ్యవర్తి ఏజెంట్ సాదిక్ ద్వారా డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ లో ఇటీవల ఏసీబీ దాడులతో అవినీతి ఉ ద్యోగుల ఆట కట్టిస్తున్నారు..పట్టణ ప్రాంతమ్మ ఏజెన్సీ ప్రాంతమా అని కాదు ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తున్నాం.. ఏసీబీ డిఎస్పి రమేష్ అటవీ శాఖకు సంబంధించి ఈ సంవత్సరం ఇది నాలుగవ కేసు అని ఏసీబీ డిఎస్పి రమేష్ తెలిపారు.. ఇప్పటికే గుండాల కొమరారం అటవీ శాఖ పరిధిలో కేసులు నమోదు అయ్యాయని కొత్తగూడెం కార్పొరేషన్ భద్రాచలం పరిధిలోను ఏసీబీ దాడుల్లో పలువురు లంచం తీసుకుంటూ దొరికిన ఘటనలు జరిగాయన్నారు. మాకు వస్తున్న ప్రతి ఫిర్యాదును పరిశీలన చేస్తున్నామని ఏజెన్సీ ప్రాంతం నుంచి కూడా ఎంతో అవగాహనతో ఏసీబీని ఆశ్రయించడం అభినందనీయమన్నారు

# ఆదివాసి మహిళపై అత్యాచారం, హత్య ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- **శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం**
- **ఆదివాసి, మహిళా సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా ఉద్యమించాలి**
- **పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్**



**సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ):** ఆదివాసి మహిళపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. ఇంత తీవ్రమైన ఘటన జరిగినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదే ఘటన అగ్రకులాలకు చెందిన మహిళకు జరిగి ఉంటే రాష్ట్రం, దేశం మొత్తం స్పందించే పరిస్థితి ఉండేదని, ఆదివాసి మహిళ విషయంలో మాత్రం ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో వెటర్నరీ డాక్టర్ దిశపై జరిగిన ఘటన సమయంలో రాష్ట్రం, దేశం మొత్తం స్పందించిన విషయాన్ని గుర్తుచేశారు. మరి ఆదివాసి మహిళలు మనుషులుగా కనిపించరా? వారి జీవితాలకు విలువ లేదా? న్యాయం ఎవరి వైపు ఉంది? చట్టం ఎవరి కోసం పనిచేస్తోంది? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతం నుంచి ఎన్నో కలలు, ఆశయాలతో పట్టణానికి వచ్చిన గిరిజన బిడ్డ శిరీష తన కుటుంబాన్ని ఆదుకోవాలని, తల్లిదండ్రుల కష్టాలను తీర్చాలని, జీవితంలో ఎదగాలని కలలు కన్నారని తెలిపారు. నర్సుగా సేవలందిస్తూ కుటుంబానికి అండగా నిలవాలని ఆశించిన ఆమె జీవితాన్ని దుర్మార్గులు అర్ధంతరంగా ముగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికాన్ని జయించి చదువులో ఎదిగి, సమాజంలో తనకంటూ గుర్తింపు సంపాదించుకోవాలని ప్రయత్నించిన ప్రతి గిరిజన యువతిలో శిరీష ప్రతిబింబిస్తుందని అన్నారు. శిరీష మరణం కేవలం ఒక కుటుంబానికి జరిగిన విషాదం కాదని, తమ జీవితాల్లో ఎదగాలని కలలు కనే వేలాది మంది గిరిజన ఆడబిడ్డల భద్రతకు సంబంధించిన తీవ్రమైన ప్రశ్న అని పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డ భద్రత కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు క్షేమంగా తిరిగి వస్తుందనే నమ్మకం ప్రతి కుటుంబానికి ఉండాలని, శిరీష ఘటన ఆ నమ్మకాన్ని ఛిద్రం చేసిందని అన్నారు. ఈ ఘటనను కేవలం ఒక వార్తగా చూసి మరిచిపోకుండా న్యాయం కోసం ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని పిలుపునిచ్చారు. "శిరీష తిరిగి రాదు. ఆమె కలలు తిరిగి రావు. ఆమె కుటుంబం కోల్పోయిన ఆనందం తిరిగి రాదు. కానీ ఆమెకు న్యాయం జరిగేలా సమాజం పోరాడగలదు" అని భూక్య శివ నాయక్ అన్నారు. గిరిజన సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామికవాదులు, మానవ హక్కుల సంఘాలు ఐక్యంగా నిలబడి నిందితులకు కఠిన శిక్ష పడే వరకు పోరాడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, కేసుపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ కేసుపై తక్షణమే స్పందించకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అవసరమైతే హైదరాబాద్‌లోని సెక్రటేరియట్, డీజీపీ కార్యాలయం, ముఖ్యమంత్రి నివాసం వరకు ఆదివాసి సంఘాలతో కలిసి ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

## ఆదివాసి ప్రజాప్రతినిధుల మౌనం ఎందుకు?

ఆదివాసి మహిళకు ఇంత దారుణమైన అన్యాయం జరిగినప్పటికీ చట్టసభల్లో ఉన్న ఆదివాసి మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగా స్పందించకపోవడం సిగ్గుచేటని భూక్య శివ నాయక్ అన్నారు. నిత్యం ముఖ్యమంత్రి వెంట తిరుగుతూ, సన్మానాలు చేయించుకుంటూ, ప్రభుత్వాన్ని పొగడటంలో ముందుండే ఆదివాసి ప్రజాప్రతినిధులకు శిరీష ఘటన ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ఒక ఆదివాసి బిడ్డకు న్యాయం జరిగేలా మాట్లాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా? మీ కళ్లకు ఈ ఘటన కనిపించడం లేదా? అని నిలదీశారు. ప్రజలు ఈ మౌనాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో ప్రజాప్రతినిధుల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగాలని, నిందితులకు శిక్ష పడే వరకు ప్రశ్నించాలని, మరో గిరిజన బిడ్డ జీవితంలో ఇలాంటి విషాదం చోటుచేసుకోకుండా సమాజాన్ని చైతన్యపరచాలని భూక్య శివ నాయక్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట



- **వీణవంకలో భారీ నిరసన -- రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్**

**వీణవంక, సెప్టెంబర్ 3(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండువేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ బాకీ కార్డు ను ప్రజలకు పంపిణీ చేస్తూ అమలు కాని హామీల పై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పి నేడు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "100 రోజుల్లో అమలు" అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా కొరత, రైతు సంక్షేమ పథకాల నిర్లక్ష్యం, సాగునీటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయని అన్నారు. రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి హామీలు అమలు కాక రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని వారు తెలిపారు. అలాగే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి కీలక హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని పేర్కొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, మాడ సదావ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిపల్లి మహిపాల్ రెడ్డి, నీల కుమారస్వామి, దాసరపు రాధాకృష్ణ, కాసర్ల సుధాకర్, జక్కు నారాయణ, ముత్యాల శంకర్, నాగిడి సంజీవ రెడ్డి, కాంతారెడ్డి మధుసూదన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అడిగోప్పుల సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక భరోసా

- **అకాల మృతిచెందిన బూర్ల రాజేందర్ కుటుంబానికి బ్యాటరీ షాపు యజమానులు, ఎలక్ట్రిషన్స్ అండ**

**జమ్మికుంట, సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా బ్యాటరీ, ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న బుర్ల రాజేందర్ అకాల మరణంతో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. రాజేందర్ స్వస్థలం కమలాపూర్ మండలం మరిపెల్లిగూడెం గ్రామం. ఆయనకు భార్యతో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. రాజేందర్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న రాజేందర్‌ను కోల్పోవడంతో భార్య, పిల్లలు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న పరిస్థితిని గుర్తించిన జమ్మికుంట పట్టణంలోని బ్యాటరీ షాపు యజమా నులు, ఎలక్ట్రిషన్ షాఫ్ యాజమాను లు మానవ త్వాన్ని చాటుకున్నారు. "మీకు మేమున్నాం" అంటూ బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ తమ వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించారు. రాజేందర్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. అకాల మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి తోటి వ్యాపారులు, ఎలక్ట్రిషన్ షాఫ్ యాజమానులు ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు అభినందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రగతి ప్రణాళిక నివేదిక ర్యాలీ

- **హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు...**




**కమలాపూర్ సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ ) :** హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాలతో మేరకు కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రగతి పాలన నివేదిక కార్యక్రమం సందర్భంగా కమలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసాల శ్రీనివాస్ అధ్యక్షతన వెయ్యి మంది కార్యకర్తలతో అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండు కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టిఆర్ఎస్ మేనిఫెస్టో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోను ఒకచోట కూర్చొని ఏ ఏ పార్టీ ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిందో గ్యారంటీలను అమల య్యాయో పరిశీలించడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుకు రావాలని డిమాండ్ చేయనైనది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, డాక్టర్ మౌటం కుమారస్వామి, బాలసాని రమేష్ గౌడ్, మాట్ల రమేష్, పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, విష్ణుదాసు, వంశీధర్ రావు, జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, ఆడెపు విజయ, ముండెద్దుల నాగరాజు, పెరుమాండ్ల పరుశు రాములు, గాలిబు నవీన్, గంధసిరి అనిల్, గంధసిరి బిక్షపతి, మాట్ల కళ్యాణ్, జన్ను బిక్షపతి, సర్పంచులు వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు లతో సహా కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లన్నపల్లిలో అభివృద్ధి పరుగులు..సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

- ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం..
- కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో, మల్లన్నపల్లి సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ అధ్యక్షతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు సహకారంతో రూ.5 లక్షల నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ తదితర సౌకర్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

### ప్రజల సమస్యలకు ప్రాధాన్యత

మల్లన్నపల్లి గ్రామంలో రహదారి సౌకర్యం మెరుగుపరచాలన్న ప్రజల అవసరాన్ని గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు సమకూర్చినట్లు నాయకులు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో బురద, గుంతల సమస్యలు తగ్గడంతో పాటు గ్రామస్తులకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటికి నిధులు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

### కాంగ్రెస్ నాయకుల హామీ

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని నాయకులు అన్నారు. గ్రామస్తులు తమ సమస్యలను స్థానిక నాయకుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే మంజూరైన నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామంలోని ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు నాయకులు చొరవ చూపాలని కోరారు.

### భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కనుకుల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, బెల్లపు ఐలయ్య, మూడెత్తుల మల్లేష్, లాల్ మహ్మద్, అన్వేష్, గంధం రవీందర్, వేముల ప్రవీణ్ రెడ్డి, మోత్కూరి రాజు ఎండి అక్బర్ బాషా పెరుమల్ల శ్రీనివాస్ తాళ్ల పెల్లి సారయ్య . కంచర్ల రవి మడిపల్లి కుమార్. పంచాయతీరాజ్ ఏఈ గ్రామ కార్యదర్శి బండారి మహేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### విద్యార్థుల భద్రతపై షీ టీం అవగాహన సదస్సు



**రేగొండ సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై స్వప్న కుమారి మరియు సిబ్బంది విద్యార్థులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, మహిళలు మరియు విద్యార్థుల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌ను స్వీకరించవద్దని, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు, విద్యార్థుల భద్రతకు షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరైనా అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీంకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి, నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీకు దండం పెడతాము మాకు రోడ్డు వద్దు మూర్రో...కాసింపల్లి ప్రజలు

- ఎంపీడీఓకు గ్రామస్థుల విజ్ఞప్తి
- పిల్లలు ప్రమాదాలు గురైతారని ఆందోళన



**కమలాపూర్ సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ ) :** తమ గ్రామం గుండా హెచ్‌పీసీఎల్ ప్లాంట్‌కు సంబంధించి ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద పాత రోడ్డును విస్తరించి నూతన రోడ్డు వేసేందుకు అధికారులు చేపడుతున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని ఖాసీంపల్లి గ్రామస్థులు కమలాపూర్ ఎంపీడీఓకి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోకి, ప్లాంట్‌కు నిత్యం వచ్చి వెళ్లే లారీల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని, గ్రామం గుండా ఈ రోడ్డు నిర్మాణం చేపడితే భవిష్యత్తులో ప్రాణాపాయం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 150 ఇళ్లు ఉన్నాయి. రోడ్డుకిరువైపులా ఇళ్లు ఉండటంతో లారీల రాకపోకల వల్ల చిన్నపిల్లలు, వృద్ధుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. నిత్యం వాహనాల శబ్దాలు, దుమ్ము-ధూళితో తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని గ్రామస్థులు తెలిపారు. హెచ్‌పీసీఎల్ భారీ లారీల రాకపోకల వల్ల ఇళ్లు కంపించి, గోడలు దెబ్బతింటాయని వారు వాపోయారు. గతంలో కూడా ఈ మార్గంలో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ప్రయత్నించగా గ్రామస్థుల నిరసనల ఫలితంగా పనులు నిలిపివేశారు. మళ్లీ ఇప్పుడు అదే రోడ్డును వేస్తామని అధికారులు చెప్పడం సరికాదని అన్నారు. ప్లాంట్‌కు సంబంధించి వాహనాలు వెళ్లేందుకు గ్రామం బయటి నుంచి పాత రోడ్డు మార్గాన్ని ఉపయోగించేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగించే తమపై మానవతా దృక్పథంతో స్పందించి, ఖాసీంపల్లి గ్రామం గుండా రోడ్డు నిర్మించకుండా న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# వెయ్యి రోజుల ప్రజాపాలన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది

### ఎమ్మెల్యే జీఎస్సార్...



**రేగొండ సెప్టెంబర్ 3 పీపుల్స్ డైరీ..** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతుల కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో వేలాది ఉద్యోగాల భర్తీతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ప్రజల అవసరాల కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పనిచేస్తున్నారని, వెయ్యి రోజుల ప్రజాపాలన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేసిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పాలన కొనసాగిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, నయినేని సంపత్ రావు, రేగొండ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు వారణాసి మౌనిక అంజి, కేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పుల్లూరి బాబు రావు,మేకల బిక్షపతి, ఇప్పకాయల నర్సయ్య, మైస బిక్షపతి, పట్టెం శంకర్, బండారి దేవేందర్, ముడుతన పల్లి శంకర్, బానోతు రవీందర్,గోరి కొత్త పల్లి మండల అధ్యక్షులు ఓం ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండా సురేఖ బర్తరఫ్.. రేవంత్ రెడ్డిని శపించిన ఆమె కుమార్తె సుస్మిత



తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని, కొండా సురేఖ తొలగింపునకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు సిఫార్సులు పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆమెపై వేటు తప్పలేదు.

# కొండా సురేఖ వ్యవహారంపై రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

### పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబడి ఉండాలని సూచన



తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని, దానికి అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. మునుగోడులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "కొండా సురేఖకు సంబంధించిన పూర్తి నివేదిక హైకమాండ్ వద్ద ఉంది. పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబడి ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలను కాంగ్రెస్ అధిష్ఠానమే పర్యవేక్షిస్తుందని తెలిపారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయడమే తన ప్రధాన కర్తవ్యమని రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. తన పూర్తి దృష్టి కార్యకర్తల సంక్షేమంపైనే ఉందని పేర్కొన్నారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్‌కు లేఖ రాశారన్న వార్తల నేపథ్యంలో ఈ రాజకీయ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఓటర్ల జాబితాపై అధికారుల ఫోకస్

### 5,384 మందికి నోటీసులు!- 701 మంది ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి



**భీమదేవరపల్లి: సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ ) :** ఓటర్ల జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించే దిశగా భీమదేవరపల్లి మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగం పుంజుకుంది. మండలంలోని 25 గ్రామపంచాయతీల పరిధిలో 46 పోలింగ్ బూత్‌లలో 5,384 మంది ఓటర్లకు బీఎల్‌ఓలు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్లక్ష్యం చేయకుండా, బి ఎల్ ఓ లు సూచించిన విధంగా అవసరమైన గుర్తింపు, ఇతర ధ్రువపత్రాలను సమర్పించాలని అధికారులు సూచించారు. 701 మంది మ్యాపింగ్‌పై ప్రత్యేక పరిశీలన ఎస్ఐఆర్‌లో భాగంగా 701 మంది ఓటర్ల వివరాలకు సంబంధించి మ్యాపింగ్ సక్రమంగా లేకపోవడంతో, వారి వివరాలను మరోసారి పరిశీలించి మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తహసీల్దార్ ప్రవీణ్ తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో సర్వే నిర్వహించి, నోటీసులు అందుకున్న వారి నుంచి సంబంధిత ధ్రువపత్రాలను బీఎల్‌ఓలు స్వీకరిస్తున్నారని వెల్లడించారు. సెప్టెంబర్ 23లోపు పత్రాలు అందజేయాలి నోటీసులు అందుకున్న ఓటర్లకు సెప్టెంబర్ 23 వరకు గడువు ఉందని తహసీల్దార్ తెలిపారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా సాధ్యమైనంత త్వరగా నోటీసులో పేర్కొన్న పత్రాలను సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# కొండా సురేఖకు కేఏ పాల్ ఓపెన్ ఆఫర్

### ప్రజాశాంతి పార్టీలోకి రావాలంటూ కేఏ పాల్ ఆహ్వానం



తెలంగాణ కాంగ్రెస్ సర్కార్‌లో మంత్రి కొండా సురేఖ రాజీనామా ఉదంతం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కొండా సురేఖ కుమార్తె చేసిన ఆరోపణలు, ఆ తర్వాత క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశించడం తుఫాను రేపింది. ఈ క్రమంలోనే మంత్రి పదవికి ఆమె రాజీనామా చేయడం దాదాపు ఖరారైనట్లు వార్తలు రావడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నాటకీయ పరిణామాల మధ్య ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. మంత్రి పదవిని కోల్పోతున్న కొండా సురేఖకు కేఏ పాల్ బహిరంగ ఆఫర్ ఇస్తూ... తమ ప్రజాశాంతి పార్టీ తలుపులు ఆమె కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని, వేరే ఏ ఇతర పార్టీలోకీ వెళ్లవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నేతల పదవులకే భద్రత ఉంటుందని... బీసీ, బడుగు, బలహీన వర్గాల నేతల పదవులకు ఎప్పుడూ ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌లో బీసీ నాయకులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించిన కేఏ పాల్.. బడుగు వర్గాలకు నిజమైన న్యాయం జరగాలంటే ప్రజాశాంతి పార్టీయే ఏకైక వేదిక అని చెప్పారు. కొండా సురేఖ కాంగ్రెస్ వీడి తమ పార్టీలోకి వస్తే తగిన గౌరవం, ఉన్నతమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సురేఖ కేబినెట్ నుంచి బయటకు రావడం ఖాయమనే ప్రచారం ముమ్మరమైన వేళ, కేఏ పాల్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి.

# ములుగు జిల్లాలో విషాదం..

### మందుపాతర పేలి గిరిజనుడి మృతి

ములుగు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో పాత మందుపాతర పేలి ఓ గిరిజనుడు ప్రాణాలు కోల్పోయాడు. వెదుల్లచెరువు కాలనీకి చెందిన మడకం నాగేశ్వరరావు (35) అనే వ్యక్తి ఈ ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, నాగేశ్వరరావు వెదురు బొంగుల సేకరణ కోసం కర్రెగుట్టల్లోకి వెళ్లారు. ఈ క్రమంలో గతంలో మావోయిస్టులు అమర్చినట్లుగా భావిస్తున్న మందుపాతరపై ఆయన కాలు వేయడంతో అది ఒక్కసారిగా పేలింది. ఈ పేలుడు ధాటికి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగగా, మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. గతంలో ఈ ప్రాంతం మావోయిస్టులకు కేంద్రంగా ఉండేదని, వారు అప్పట్లో అమర్చిన మందుపాతరలు ఇంకా భూమిలో ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో కూడా ఇదే ప్రాంతంలో మందుపాతరను నిర్వీర్యం చేస్తుండగా ఓ జవాన్ గాయపడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, అటవీ ప్రాంతంలో అనుమానాస్పద వస్తువులు లేదా వైర్లు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ప్రస్తుతం కర్రెగుట్టల పరిసరాల్లో మరిన్ని మందుపాతరలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

## ఏపీ, తెలంగాణలో వానలు.. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక

**13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ ఏపీలో సెప్టెంబర్ 5 వరకు వర్షాలు కురిసే అవకాశం**



తెలుగు రాష్ట్రాల్లో రానున్న కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, తెలంగాణలోని హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో అల్పపీడనం కొనసాగుతుండగా, దానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీనికి తోడు, మధ్యప్రదేశ్ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతోందని, వీటి ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు చేపల వేట కోసం బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద ఉండరాదని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

## ఆనంద్ సాయి కొడుకు కేసులో బిగ్ ట్విస్ట్

**బెయిల్ వచ్చాక గంజాయి వీడియో కలకలం!**



ఒకరి మృతికి కారణమైన కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు గంజాయి సేవిస్తున్న పాత వీడియో సోషల్ మీడియాలో వైరల్ రక్త నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిన పోలీసులు పాత వీడియోపై కూడా విచారణ జరుపుతున్నట్లు వెల్లడి ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు సందీప్ హిట్ అండ్ రన్ కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఒకరి మృతికి కారణమైన ఈ కేసులో నిందితుడిగా ఉన్న సందీప్‌కు బెయిల్ లభించిన కొన్ని గంటల్లోనే, అతడు గంజాయి తాగుతున్నట్టుగా ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కొత్త పరిణామంతో పోలీసులు దర్యాప్తును మరో కోణంలో వేగవంతం చేశారు. ఈ నెల 1న రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేగంగా కారు నడిపి ఒకరి మరణానికి సందీప్ కారణమయ్యాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కారు ఆపకుండా వెళ్లిపోవడంతో (హిట్ అండ్ రన్) అతడిపై పలు సెక్షన్లతో పాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అయితే, ప్రమాద సమయంలో సందీప్ మద్యం తాగలేదని, యూరిన్ డ్రగ్స్ స్క్రీనింగ్‌లో కూడా నెగటివ్ అని తేలడంతో ప్రాథమికంగా ఊరట లభించింది. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులు సందీప్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, అతడికి బెయిల్ మంజూరైంది. అయితే, సందీప్ గంజాయి పీలుస్తున్నట్లు ఉన్న ఒక పాత వీడియో బుధవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ఈ వీడియో తమ దృష్టికి వచ్చిందని, దానిపై కూడా విచారణ జరుపుతున్నామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపారు. ఈ వీడియో నేపథ్యంలో సందీప్ రక్త నమూనాలను సేకరించి, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ అధునాతన పరీక్ష ద్వారా కొన్ని నెలల క్రితం మాదకద్రవ్యాలు తీసుకున్నా కూడా కచ్చితంగా గుర్తించవచ్చని ఇన్‌స్పెక్టర్ వివరించారు. వీడియో పాతదే అయినప్పటికీ, డ్రగ్స్ వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.

## హైదరాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

**'గంజా క్వీన్' నీతూ బాయిపై ఈడీ రైడ్స్**

గంజాయి అక్రమ రవాణా కేసుల్లో కీలక నిందితురాలిగా ఉన్న నీతూ బాయి అలియాస్ 'గంజా క్వీన్'కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని 9 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. నీతూ బాయి, ఆమె అనుచరులతో సంబంధం ఉన్న నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడులు నగరంలో కలకలం రేపాయి. తెలంగాణ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం 'ఈగల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్), ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గతంలో నీతూ బాయి, ఆమె ముఠాపై నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ విచారణను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 'నశా ముక్త్ భారత్' ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల కేసులపై కేంద్ర ఏజెన్సీలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ సోదాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన పలు కేసుల్లో నీతూ బాయి పరారీలో ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. ఈగల్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసిన ఈడీ, గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయం, దానిని ఎలా మళ్లించారనే దానిపై దృష్టి సారించింది. ముఖ్యంగా ఈ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన కోట్లాది రూపాయలను హవాలా మార్గాల్లో తరలించినట్లు ఈడీ బలంగా అనుమానిస్తోంది. గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుతో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ సోదాల్లో భాగంగా అక్రమ ఆర్జనలకు సంబంధించిన ఆధారాలు, ఆస్తి పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గంజాయి వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బును కుటుంబ సభ్యులు లేదా బినామీల పేర్లతో స్థిరాస్తులు, ఇతర ఆస్తులలో పెట్టుబడిగా పెట్టారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. నానక్‌రామ్‌గూడలోని లోథా బస్తీలో ఉన్న నీతూ బాయి నివాసం, గంజాయి రిటైల్ అమ్మకాలకు అడ్డాగా మారిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె భర్త మున్నా సింగ్, కుమారులు గౌతమ్, గోవింద్, కుమార్తె ఈ వ్యాపారంలో పాలుపంచుకుంటూ గంజాయి ప్యాకింగ్, అమ్మకాలలో సహాయం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈగల్ అధికారులు జరిపిన దాడుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సహా పలువురు బానిసలు ఆమె ఇంటి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. అయితే, పలు కేసుల్లో నిందితురాలిగా ఉన్నప్పటికీ నీతూ బాయి అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. 2024లో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ఆమె నివాసంపై దాడి చేసి 20 కిలోల గంజాయి, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. సోదాలు ముగిసిన తర్వాత ఈ దర్యాప్తునకు సంబంధించిన పూర్తి వివరాలను ఈడీ వెల్లడించే అవకాశం ఉంది.

## కార్మిక వ్యతిరేక విధానాల పై సంఘటితంగా పోరాడుదాం

- **టి.యు.సి.ఐ. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి**
- **టి.యు.సి.ఐ. హన్మకొండ నగర ఉపాధ్యక్షులు ఎం.డి.యాకుబ్ పాషా**



**సైదాపూర్ సెప్టెంబర్ 3 ( పీపుల్స్ డైరీ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి.యు.సి.ఐ) హన్మకొండ నగర ఉపాధ్యక్షులు ఎం.డి.యాకుబ్ పాషా అన్నారు. గురువారం హన్మకొండ లోని డబ్బాల సెంటర్ లో సెప్టెంబర్ 6న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే టి.యు.సి.ఐ.రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ "కరపత్రాలు ఆవిష్కరించి" ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి యాకుబ్ పాషా మాట్లాడుతూ కార్మికోద్యమ నిర్మాణానికి రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కు 30 జిల్లాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ దేశ కార్మిక వర్గానికి ఉరితాడులా మారాయని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 6 పేరుతో కనీస వేతనాలను కుదించి అమలు చేయడం అన్యాయమని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో కార్మికుల బ్రతుకులు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య కార్మికుల జీవన ప్రమాణ స్థాయి రోజురోజుకీ భారమవుతున్నదన్నారు. కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు, ప్రజల డబ్బు ఎగ్గొడుతున్న కార్పొరేట్ పెట్టుబడిదారులకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. ఖమ్మంలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలలో ప్రస్తుత పరిస్థితులు, సమస్యలు చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. ఈ కౌన్సిల్ కు ప్రముఖ విద్యావేత్త ఐ. వి. రమణ రావు "కార్మిక ఉద్యమం- కర్తవ్యాలు" అంశంపై బోధించనున్నారని, యూనియన్ అఖిలభారత ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు కే. సూర్యం ,ఎస్.ఎల్. పద్మ తదితరులు ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ. హన్మకొండ నగర కమిటీ నాయకులు శ్రీకాంత్, బండి కుమార్, భిక్షపతి, కొమురయ్య, నాగేశ్వర్, రాములు, పాపన్న, కొమ్మలు, వెంకటాద్రి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,బీసీ నేత గీకురు రవీందర్ కన్నుమూత

- **కానిస్టేబుల్ ఉద్యోగాన్ని వదిలి ఉద్యమించిన గొప్ప బహుజన బిడ్డ రవీందర్..**
- **కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో తీరని లోటు..!!**
- **రవీందర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**





**చిగురుమామిడి,సెప్టెంబర్ 03(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గీకురు రవీందర్ అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. ఆయన మరణం కరీంనగర్ జిల్లా రాజకీయ రంగంతోపాటు బహుజన లోకానికి తీరని లోటును మిగిల్చింది. చిగురుమామిడి మండలంలో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఏకైక నాయకుడిగా గీకురు రవీందర్ గుర్తింపు పొందారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రభుత్వ ఉద్యోగమైన కానిస్టేబుల్ పోస్టుకు సైతం రాజీనామా చేసి, ఉద్యమ పథంలో దూకారు. నమ్మిన సిద్ధాంతం కోసం, తెలంగాణ సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప బీసీ బిడ్డగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. ప్రజా సేవకుడిగా ఆయన ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని, రెండుసార్లు చిగురుమామిడి సర్పంచ్‌గా, సింగిల్ విండో డైరెక్టర్‌గా, జెడ్పీటీసీగా, జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) మండల అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బహుజనుల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. గీకురు రవీందర్ వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. కొంతకాలం క్రితం రవీందర్ భార్య అనారోగ్యంతో మరణించారు. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ, ఇద్దరు కూతుర్ల భవిష్యత్తు కోసం ఆలోచిస్తూనే ఆయన ప్రజా జీవితాన్ని వీడలేదు. చివరి శ్వాస వరకు ప్రజల కోసమే బతికిన ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శం, స్ఫూర్తిదాయకమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, బహుజన సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి,బహుజన సంక్షేమానికి తన జీవితాన్ని ధారపోసిన గీకురు రవీందర్ అకాల మరణంతో ఆయన ఇద్దరు కుమార్తెలు పూర్తిగా అనాథలుగా మారారు. గతంలోనే తల్లిని కోల్పోయిన ఆ పిల్లలు, ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి తీవ్ర దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఒక గొప్ప ఉద్యమకారుడి కుటుంబం ఈరోజు ఇంతటి కష్టాల్లో పడటం అత్యంత బాధాకరమని,తెలంగాణ ప్రభుత్వం,జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి బాధ్యత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల మాజీజ డ్పీటీసీ గీకురు రవీందర్ మృతి పట్ల రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. గీకురు రవీందర్ మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రవీందర్ అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. రవీందర్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో రవీందర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. గీకురు రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. కన్నతండ్రికి కూతురు నిప్పు పెట్టే సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బుడుకోలు దేవేందర్ రెడ్డి,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ గుర్రాల మల్లేశం ముదిరాజ్,డిసిసి కార్యదర్శి సాంబారి బాబు,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర పల్లె సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం, పలు గ్రామాల సర్పంచులు,నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోదీని అడిగే దమ్ముందా?.. తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్

- **మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలని సూచన**
- **కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలని డిమాండ్**
- **తెలంగాణకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపణ**
- **మెట్రో, నవోదయ, కేంద్రీయ పాఠశాలల అంశాలు ప్రస్తావన**
- **ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్**





తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

## బీసీ మహిళ కాబట్టే వేటు వేశారు: కొండా సురేఖ బర్తరఫ్ పై శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ కేబినెట్ నుంచి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలనే అంశంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం తీవ్రస్థాయిలో విరుచుకు పడింది. ఒక బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలిగించా లనుకోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనకు నిరసనగా నారాయణపేట జిల్లా కోస్గిలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన 'బీఆర్ఎస్ రైతు గర్జన' సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు నిత్యం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బహిరంగంగానే మాట్లాడుతున్నారని, కానీ కేవలం ఓ బీసీ మహిళా నాయకురాలిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని పదవి నుంచి తొలగించడం కాంగ్రెస్ వైఖరికి అద్దంపడుతోందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. సొంత పార్టీ మంత్రుల్లో కొందరికి ఒక న్యాయం, కొండా సురేఖకు మరొక న్యాయమా? అని నిలదీశారు. ప్రస్తుత కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అవినీతి, కమీషన్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని ప్రభుత్వం, సురేఖ విషయంలో మాత్రం ఇంత కఠినంగా వ్యవహరించడం వెనుక బీసీ వ్యతిరేక ఆలోచనా ధోరణి ఉంది



## బొడ్రాయి 17వ పునః ప్రతిష్ఠాపన వేడుకలు

**మట్టెవాడ, సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ గోవిందరాజ స్వామి గుట్ట ప్రాంతంలోని కూరగాయల మార్కెట్ కూడలిలోని పోతురాజు భూలక్ష్మి సమేత బొడ్రాయి దేవతలకు 17వ సంవత్సరాల పునః ప్రతిష్ఠాపన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బొడ్రాయి అభివృద్ధి కమిటీ సభ్యులు చింతాకుల సునీల్, బాశుపాక సదానందం, రాజకుమార్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ పాల్గొని గ్రామ దేవతలను పూజించడం ద్వారా ప్రజలకు మనోధైర్యం భగవంతుడు మన మధ్యలోనే ఉన్నాడు అన్న భావనతో సంతోషంగా జీవితంలో వచ్చే ఎలాంటి కష్టాన్నయినా ఎదుర్కొంటారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, శ్రీనివాస్, వెంకట్, శరత్, సుందర్, రమేష్, అమర్, శ్రీధర్, కృష్ణ,ఎమహేష్, సాగర్, గోపి, చందర్, రాధాకృష్ణ, చారి బాబు, దినేష్, సందీప్, అనిల్ పాల్గొన్నారు.

## హైదరాబాదులో ఘోర రహదారి ప్రమాదం..

### మహబూబాబాద్ విద్యాశాఖ అధికారి ఏకైక కుమారుడు మృతి





**మహబూబాబాద్ , సెప్టెంబరు 3 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాదు జిల్లా విద్యాశాఖలో తీవ్ర విషాదం నెలకొంది. జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి ఏకైక కుమారుడు శ్రీ వేద్ హైదరాబాదులో గురువారం ఉదయం జరిగిన ఘోర రహదారి ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఈవిషాద వార్త తెలియగానే వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శ్రీవేద్ మరణం పట్ల పలువురు సంతాపం తెలియజేస్తున్నారు. ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్యనారాయణమూర్తి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుమారుడిని కోల్పోయిన పుత్రశోకాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ కుటుంబానికి దేవుడు ప్రసాదించాలని కోరారు.

## డీఈఓ కుమారుడి మృతి పట్ల ట్రస్మా సానుభూతి

**కేసముద్రం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. సత్యనారాయణ మూర్తి ఏకైక కుమారుడు శ్రీ వేద్ ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ట్రస్మా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ పేర్కొన్నారు.ఈ విషాదకర ఘటన పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శ్రీవేద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుమారుడి అకాల మరణంతో విషాదంలో ఉన్న సత్యనారాయణ మూర్తి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని దుఃఖాన్ని భరించే ధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ట్రస్మా మహబూబాబాద్ జిల్లా శాఖ తరపున సత్యనారాయణ మూర్తి కుటుంబానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నామని చిర్ర యాకాంతం గౌడ్ పేర్కొన్నారు.

## బిఎల్ఓల బకాయి గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలి

### జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రం పంపిన దళిత విద్యావంతుల వేదిక



**నల్లబెల్లి, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** సర్పంచ్ ఎన్నికలతో పాటు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో విధులను సమర్థవంతంగా నిర్వహించిన బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బీఎల్ఓ) గత మూడేళ్లుగా బకాయి ఉన్న గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ నుండి రిజిస్టర్ పోస్ట్ ద్వారా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (హైదరాబాద్)తో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు విజ్ఞాపన పత్రాలు పంపించారు.ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బిఎల్ఓలు విరివిగా సేవలు అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తు న్నారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయం నుంచి బిఎల్ఓల కు అందాల్సిన వేతనాలు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉండటం బాధాకరం.రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి బిఎల్ఓలను ఆర్థికంగా ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో దళిత విద్యావంతుల వేదిక నాయకులు మాడుగుల మహేందర్ రెడ్డి, మచ్చిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ అనేది వివాదాలకు పరిష్కారం




**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** మండల ప్రజలకు స్థానిక ఎస్సై ముప్పు సురేష్ రాజి అనేది వివాదాలకు పరిష్కార మార్గమని అన్నారు. 3వ జాతీయ లోక్ అదాలత్ ఈనెల 12న రాష్ట్రంలోని అన్ని న్యాయస్థాన సముదాయాలలో నిర్వహించబడుతుంది. కాబట్టి, కక్షదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను సఖ్యతతో పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని. రాజీ అనేది వివాదాలకు శాంతియుత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, ప్రశాంతమైన సుఖవంతమైన జీవితానికి ఉత్తమ మార్గమని. జాతీయ లోక్-అదాలత్‌లో ప్రజలందరు తమ సమస్యలను పరిష్కరించుకోగలారని మండల ప్రజలకు ఎస్సై ఎం. సురేష్ సూచించారు

## నర్మదా నది నుండి శివలింగ సేకరణ పూర్తి



**కేసముద్రం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో రానున్న కార్తీక మాసంలో శివలింగ ప్రతిష్ట చేయనున్న నేపథ్యంలో, శివలింగాన్ని సేకరించడానికి దేవాలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ ప్రవీణ్ నంబూద్రి ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ సభ్యులు ఈ నెల 1వ తేదీన బయలుదేరి వెళ్లారు.అందులో భాగంగా గురువారం మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ పట్టణం, బేడాఘాట్ దగ్గర ఉన్న పవిత్ర నర్మదా నది ఒడ్డున, నది ప్రవాహం వల్ల స్వయంగా ఏర్పడిన శివలింగ రూపాన్ని ప్రధాన తాంత్రి చేతుల మీదుగా సేకరించారు.ఈ యాత్రలో దేవాలయ కమిటీ బాధ్యులు సీనియర్ గురుస్వామి పోలేపల్లి యాకుబ్ రెడ్డి, నాగేశ్వర చారి, పెరుమాళ్ల ఎల్లా గౌడ్, కూరెల్లి సతీష్, కక్కెర్ల ఐలయ్య, వాంకుడోత్ బిచ్చు నాయక్, చాపల మధు, భూక్య మల్సూర్, తండ వీరన్న, గుగులోతు రమేష్, ధరావత్ బాలు పాల్గొన్నారు. కార్తీక మాసంలో శివలింగ ప్రతిష్టకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ తెలిపింది.

# అటవీ భూముల్లో 'పంచాయతీ' పెత్తనం!

## తీగలవేణిలో అక్రమాలపై విచారణ..గ్రామం పంచాయతీ కార్యాలయం లో ఎంపీవో విచారణ

**గూడూరు, సెప్టెంబరు 3 (పీపుల్స్ డైరీ) :** అటవీశాఖ భూములపై గ్రామపంచాయతీ పెత్తనం సాగుతోందా? నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నంబర్లు కేటాయించారా? పంచాయతీ తీర్మానాల ముసుగులో అనుమతులు ఇచ్చారా? అటవీ భూముల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కూడా పంచాయతీ స్థాయిలో అనుమతులు మంజూరు చేశారా? మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి గ్రామపంచాయతీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు ఇప్పుడు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అటవీశాఖకు సంబంధించిన భూముల్లో ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండానే 11 ఇంటి నంబర్లు కేటాయించారన్న ఫిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో గూడూరు ఎంపీవో విచారణ చేపట్టారు. ఈ మేరకు గురువారం తీగలవేణి గ్రామపం చాయతీ కార్యాలయంలో నిర్వహించిన విచారణకు ఫిర్యాదుదారు గంధం భరత్‌తో పాటు సర్పంచ్ ధరావత్ రాజు, పంచాయతీ కార్యదర్శి యం. విజయకుమారి, కారోబార్ డి. సౌమ్య హాజరయ్యారు.

### ఇంటి నంబర్ల 'గుట్టు' తేలేదెప్పుడు?

అటవీ భూముల్లో ఇంటి నంబర్లు కేటాయించిన వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత భూములకు హక్కు పత్రాలు ఉన్నాయా? అటవీశాఖ అనుమతి తీసుకున్నారా? రెవెన్యూ శాఖ నుంచి ధ్రువీకరణ ఉందా? పంచాయతీ రికార్డుల్లో ఏ ప్రాతిపదికన ఇంటి నంబర్లు నమోదు చేశారు? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. ఇంటి నంబర్ కేటాయించిన తర్వాత పంచాయతీ పన్ను విధించారా?



ఏదైనా నిర్మాణ అనుమతి ఇచ్చారా? ఆయా అనుమతులకు ఆధారమైన పత్రాలేమిటి? అనే వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

### తీర్మానాల వెనుక ఎవరి హస్తం?

గ్రామ పంచాయతీలో జరిగినట్లు చెబుతున్న పలు తీర్మానాలపైనా ఆరోపణలు ఉన్నాయి. అక్రమ తీర్మానాల ఆధారంగా ప్రభుత్వ, అటవీ భూములకు సంబంధించిన వ్యవహారాల్లో అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి.తీర్మాన పుస్తకం, సమావేశ రిజిస్టర్, ఇంటి నంబర్ రిజిస్టర్, పన్ను అసెస్‌మెంట్ రికార్డులు, అనుమతి దరఖాస్తులు, జారీ చేసిన ధ్రువపత్రాలు అన్నింటినీ అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### అటవీ భూముల్లో పెట్రోల్ బంక్?

ఇక అత్యంత కీలకమైన ఆరోపణ అటవీశాఖ భూముల్లో పెట్రోల్ బంక్‌కు గ్రామపంచాయతీ అనుమతులు ఇచ్చారన్నది. అటవీ భూమిలో నిర్మాణానికి సంబంధిత శాఖల అనుమతులు లేకుండా పంచాయతీ అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉందా? ఒకవేళ అనుమతులు ఇచ్చినట్లయితే వాటికి ఆధారమైన పత్రాలు ఏంటి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పెట్రోల్ బంక్‌కు సంబంధించిన భూ హక్కు పత్రాలు, అటవీశాఖ అనుమతులు, రెవెన్యూ రికార్డులు, ఎన్‌ఓసీలు, పంచాయతీ అనుమతులు తదితరాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

### మూడు శాఖల సంయుక్త విచారణకు డిమాండ్

ఈ వ్యవహారం కేవలం పంచాయతీ పరిధిలో ముగిసే అంశం కాదని, అటవీ--రెవెన్యూ--పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు.సంబంధిత సర్వే నంబర్లను పరిశీలించి భూమి వాస్తవ స్వరూపం, హక్కులు, పంచాయతీ రికార్డులు, నిర్మాణాలు, అనుమతులు అన్నింటినీ సరిపోల్చాలని డిమాండ్ చేస్తున్నారు.

### విచారణతో 'అసలు కథ' బయటపడేనా?

తీగలవేణిలో అటవీ భూములకు సంబంధించిన వ్యవహారాల్లో పంచాయతీ అధికారులు నిబంధనలు పాటించారా? లేక అధికార పరిధిని దాటి నిర్ణయాలు తీసుకున్నారా? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. ఇంటి నంబర్ల కేటాయింపు నుంచి పంచాయతీ తీర్మానాలు.. నిర్మాణ అనుమతుల నుంచి పెట్రోల్ బంక్ వ్యవహారం వరకు అన్ని అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల విచారణలో వెలువడే వాస్తవాలపై ఇప్పుడు తీగలవేణి గ్రామస్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న

**మట్టెవాడ, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ):** భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న ఆదేశించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన బల్దియా ఇంజినీరింగ్, కుడా అధికారులతో కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్‌పై కొనసాగుతున్న వివిధ ఇంజినీరింగ్ పనుల పురోగతిని, ఇప్పటికే పూర్తయిన పనుల పరిస్థితిని కమిషనర్ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బండ్‌పై నిర్మిస్తున్న టాయిలెట్ల పనులను పరిశీలించిన కమిషనర్ వాటిని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని బండ్‌పై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి బండ్ పరిసరాల సుందరీకరణతో పాటు, భవిష్యత్‌లో నిర్వహణకు అవసరమైన చర్యలను కూడా ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని సూచించారు.



ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం, సౌకర్యవంతమైన సేవలు అందేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడవద్దని కమిషనర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, కుడా పీఓ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి ఉద్రిక్తం

### పోలీసుల తోపులాటలో రమేష్‌కు గాయం




**కేసముద్రం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై, నల్గొండ జిల్లా కార్యాలయం మరియు జిల్లా అధ్యక్షుడి నివాసంపై, అలాగే నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తల్లి మరియు ఇతర కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ మూకలు జరిపిన భౌతిక దాడి, విధ్వంసాలకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం మహబూబాద్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి దూసుకెళు తున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులతో జరిగిన తోపులాటలో కేసముద్రం బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ తలకు తీవ్ర గాయమైంది. ఆయనను జిల్లా బీజేపీ నాయకులు వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స చేయించారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

### కార్మికుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి - ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా



**నర్సంపేట, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** అసంఘటిత కార్మికులు అయినా భవన నిర్మాణ కార్మికులు మరియు హమాలి కార్మికుల సంక్షేమానికి రాష్ట్రంలో సమగ్ర చట్టం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచిన ఆ ఊసే లేదని నిరసిస్తూ ఈరోజు బి ఆర్‌టియు ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షు డు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ హమా లీ కార్మికులకు 60 సంవత్సరాలు దాటితే మార్కెట్లో లైసెన్స్ రెన్యువల్ చేయడం లేదని కొత్త లైసెన్సులు కూడా ఇవ్వడం లేదని పని ప్రదేశాలలో ప్రమాదాలకు గురైతే ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యం ఉండటం లేదని 1996 భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికు లకు లేబర్ శాఖ ద్వారా ప్రభుత్వమే నేరుగా క్లైములు కార్మికులకు ఇచ్చేదని ఇప్పుడు ఇన్సూరెన్స్ ప్రైవేట్ కంపెనీ లకు ఇవ్వడం వల్ల అనేక కొర్రీలు పెట్టి కార్మికులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ కాకుండా చేస్తున్నాయని కోట్లాది రూపాయలు వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బును ధారాదత్తంగా రేవంత్ రెడ్డి అనుచరు కంపెనీకి కట్టబెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హమాలి యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు మంద మల్లయ్య కుమారస్వా మి జనార్ధన్ భవన నిర్మాణ సంగం నాయకులు బిక్షం రవి కుమారస్వామి రాజేందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుపల్లి క్లస్టర్ ఏఈఓగా శైలజ బాధ్యతల స్వీకరణ



**శాయంపేట, సెప్టెంబర్ 3(పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండలంలోని నేరేడుపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ) గా మారేపల్లి శైలజ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరేడుపల్లి క్లస్టర్ పరిధిలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, రైతులు తమ వ్యవసాయ సంబంధిత సమస్యలు, సందేహాల పరిష్కారం కోసం ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలపై సమాచారం అందిస్తూ రైతు సంక్షేమానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# భూగర్భ జలాలను వృద్ధి చేసేందుకు జలసిరి

### జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పాత ఇస్సిపేట, కొరికిశాల గ్రామాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు గ్రామీన అభివృధి అధికారి బి సురేందర్ రైతుల భూములలో జలసిరి కార్యక్రమం కింద పంట కుంటలను ముగ్గువేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భూగర్భ జలాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం తెలంగాణ జలసిరి అని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయంతో ఈ నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టేందుకు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని భూగర్భ జలాలను వృద్ధి చేసేందుకు. ఇంటికో ఇంకుడు గుంత ఊరుకో ఊట కుంట, ప్రతి పంటకు ఫామ్ హౌస్ నిర్మించడం జరుగుతుందని అన్నారు. అయన వెంట ఎంపీడీఓ సురేందర్, ఎపిఒ మాధవి, ఈసీ తిప్పారపు రాము, టెక్నీకల్ అసిస్టెంట్స్ మహేందర్, నిరంజన్,



పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, ఇంద్రాసేన, సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం మొగుళ్ళపల్లి మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్స్ కి రివ్యూ సమావేశం తీసుకున్నారు.





# హామీల అమలుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీవెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ. బతుకమ్మ పండుగ సమయంలో మహిళలకు ఇచ్చినటువంటి నాసిరకం బతుకమ్మ చీరలను మక్క చేనులకు పిట్టలు రాకుండా కట్టారని, ఇదే ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ నాణ్యమైన చీరలను పంపిణీ చేశామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు. గురువారం మొగుళ్ళపల్లి ప్రధాన రహదారి వెంట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొగుళ్ళపల్లి చౌరస్తాలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వ యం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. కార్యకర్తలు ప్రజల కష్టంతోనే ప్రభుత్వం వచ్చిందని. ప్రజలు కోరిన ఈ ప్రభుత్వాన్ని నిజాయితీగా పరిపాలన అందిస్తామని రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఉన్నతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రైతుల కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీలు, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, 2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో వేలాది ఉద్యోగాల భర్తీతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణను ఎనిమిది లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ప్రజల అవసరాల కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, వెయ్యి రోజుల ప్రజాపాలన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేసిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మక్కచేనుకు పిట్టలు రాకుండా బతుకమ్మ చీరలను కట్టారు
ప్రజల కోసం నిజాయితీ పాలన అందిస్తున్నాం
విద్య వైద్యం మౌలిక వసతులకు ప్రభుత్వం పెద్దపీట
మహిళల ఆర్థిక సాధికారతను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ
వెయ్యి రోజుల ప్రజాపాలనతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

# భూపాలపల్లిని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండలలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రైతు విద్య వైద్యం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి కార్యకర్తలు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతుల కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీ రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ రూ.500కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొత్త రేషన్ కార్డుల పంపిణీ సన్నబియ్యం పంపిణీ వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ నాయకులు గుమ్మడి శ్రీదేవి పింగిలి జ్యోతిరెడ్డి దొడ్డి కిష్టయ్య చిలుకల రాయకోమురు గూట్ల తిరుపతి పులి తిరుపతిరెడ్డి ఓరం సమ్మయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచులు కొడారి అశోక్ గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు కొడారి ఓదెలు కర్రు లక్ష్మీ ప్రతాప్ రెడ్డి మంట రాం మనోహర్ లావుడ్య రవీందర్ నాయక్ కాసం మాధవి రాజిరెడ్డి కార్యకర్తలు మహిళలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.




# "సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం", ప్రభుత్వ మౌలిక సూత్రాలు



**శాయంపేట, సెప్టెంబర్ 3,(పీపుల్స్ డైరీ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను కేంద్రబిందువుగా చేసుకుని సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు సూత్రాలతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి కొత్త దిశను నిర్దేశించిందన్నారు. గత వెయ్యి రోజుల కాలంలో రైతులు, మహిళ లు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని, రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేసి లక్షలాది మంది రైతులను రుణభారం నుంచి విముక్తులను చేసిందన్నారు. రైతు భరోసా, సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలిచిందని, వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానానికి చేరుకోవడం ప్రభుత్వ విజయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణలో తెలంగాణ విశేష పురోగతి సాధించిందని, భారీ పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు, వేలాది ఉద్యోగ అవకాశాల సృష్టి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది వేసిందన్నారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, విమానాశ్రయాల అభివృద్ధి, మూసీ పునరుజ్జీవన ప్రణాళిక వంటి ప్రాజెక్టులు భవిష్యత్ తెలంగాణ రూపురేఖలను మార్చనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే జీఎస్సార్ తీవ్ర విమర్శలు చేశారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని, రైతులు, ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో రాష్ట్ర సంపదను దోచుకున్న పార్టీ బీఆర్ఎస్ అని ఆరోపించారు. మొత్తంగా వెయ్యి రోజుల ప్రజాపాలన తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు తీసుకెళ్తోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజాపాలన.. సంక్షేమానికి పెద్దపీట



**గణపురం, సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ) :** : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ.. రైతుల కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతుభరోసా, సన్నవడ్లకు బోనస్ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భాస్కర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కావటి రవీందర్, సర్పంచ్ లు ఎలుకపెల్లి రమేష్ మొకిడి నాగరాజు,ఉడిగే అరుణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కటుకూరి శ్రీనివాస్, వంగపల్లి భాస్కర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వెంపటి భువన సుందర్, నాయకులు గుజ్జ గంగాధర్ రావు, విడిదినేని అశోక్, చోటేమియా, ముత్యాల రాజయ్య, చింతకుంట్ల శ్రీనివాస్, ఒద్దుల అశోక్ రెడ్డి, కటుకూరి శ్రీనివాస్, బత్తిని శివశంకర్ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, దూలం కుమారస్వామి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, తిక్క సంపత్, గుర్రం తిరుపతి గౌడ్, మాదాసు అర్జున్,బటికే స్వామి,కోడెపాక అనిల్, మాడిశెట్టి రవీందర్, ఒడేపెల్లి దేవేందర్,దూడపాక దుర్గయ్య, దూడపాక శ్రీనివాస్, వంగ రవి, ఆవుల రవి,జానీ ముప్పిడి శంకర్,సైదులు, పసునూటి శంకర్, రామగిరి సంపత్, మోటం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో పగడాల సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరకగూడెం, సెప్టెంబర్ 03,(పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు, యువనేత పగడాల సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. పగడాల సతీష్ రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే యువనేతగా గుర్తింపు పొందారని అన్నారు. పినపాక మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు నమ్మిన బంటుగా సతీష్ రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆయన వెంట నడుస్తున్నారని పేర్కొన్నారు. సతీష్ రెడ్డి నాయకత్వంలో పార్టీ కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం లభిస్తోందన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంతో పాటు అనంతారం గ్రామాల్లోని పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొని సతీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శిరీష కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు కనకయ్య, ఆదినారాయణ



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** అత్యాచారానికి గురై హత్యకు గురైన నర్సు ఊకే శిరీష కుటుంబ సభ్యులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామంలోని శిరీష స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యేలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రైమ్‌కేర్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న శిరీష హాస్టల్ గదిలో అత్యాచారానికి గురై హత్యకు గురైన ఘటన తీవ్రంగా కలచి వేసిందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. అనంతరం శిరీష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్

**శాయంపేట, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, విద్యార్థుల సంక్షేమాన్ని తల్లిదండ్రుల బాధ్యతగా భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందని,దేశంలోనే ఆదర్శవంతమైన విధంగా బ్రేక్‌ఫాస్ట్ పథకం, మధ్యాహ్న భోజన పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు. మండలంలోని 27 పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో మొత్తం 922 మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నూతన భవనాల నిర్మాణం, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు,పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు వంటి కార్యక్రమాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాల భవనాల మరమ్మతులు చేపట్టడంతో పాటు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు..అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వారి విద్యా పురోగతి, అవసరాల గురించి తెలుసుకుని ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థినులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







# నీళ్లు లేక రైతుల అరిగోస

## కాలువలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి సోయి లేదు : మాజీ ఎమ్మెల్యే



నీళ్లతో కళకళలాడాల్సిన కెనాల్ చెత్తాచెదారంతో నిండిపోయిన దృశ్యం

**మహబూబాబాద్, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై గురువారం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సమరభేరి నిర్వహించింది. కాంగ్రెస్ 1000 రోజుల పాలనను వ్యతిరేకిస్తూ గూడూరు మండలం గుండెంగా గ్రామంలోని వాగ్య తండా ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాలువలోకి పార్టీ కార్యకర్తలు, రైతులతో కలిసి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.... కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాలువలన్నీ సస్యశ్యామలంగా పారేదని రైతులు సుభిక్షంగా ఉండేవారని కొనియాడారు. ఎండిపోయిన కాలువల్లోకి వెంటనే కాళేశ్వర జలాలు విడుదల చెసి ఎండి పోతున్న పంటలకు వెంటనే నీరు అందివ్వాలని డిమాండ్ చేశారు. రైతులు మొత్తము అరిగోస పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వము సోయిలేకుండ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. రైతు బీమా పెండింగ్‌లు వెంటనే క్లియర్ చేయాలి. యూరియా బుకింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎండి ఖాసీం, మాజీ వైస్ ఎంపీపీ అరె వీరన్న, మాజీ జనరల్ సెక్రెటరీ నూకల సురేందర్, గుండెంగా సర్పంచ్ బోడ కిషన్ నాయక్, రమేష్, నరసింహ నాయక్ , జిల్ల యాకన్న, కొల్లాపురం మాజీ సర్పంచ్ సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచ్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ వంటా వార్పు

**చిట్యాల, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న తీరును నిరసిస్తూ నేడు అనగా శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహించే ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఇది రైతు ద్రోహుల ప్రభుత్వం






**గోవిందరావుపేట, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు పూర్తికా వస్తున్నప్పటికీ మండల పరిధిలోని లక్నవరం సరస్సులోకి దేవాదుల నీటిని తరలించేందుకు కాలువల నిర్మాణం చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వమని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు అన్నారు. వ్యవసాయ, విద్యుత్ రంగ సంక్షోభం పై పెద్ద ఎత్తున రైతు సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనాన్ని తేటతెల్లం చేశారని అన్నారు, వ్యవసాయం,నీటి పారుదల రంగం,విద్యుత్, యూరియా, రైతు భీమా అంశాలపై నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ రైతు ద్రోహుల ప్రభుత్వమని క్లారిఫికేషన్ ఇచ్చిందన్నారు. తెలంగాణ భూములు ఎండబెట్టి రైతుల పొట్టగొట్టిన కాంగ్రెస్ ది రాక్షస జాతి అని ఆయన దుయ్యబట్టారు.కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులపై కాంగ్రెస్ కక్ష, తెలంగాణ రైతులకు శిక్ష అని ఆయన అభివర్ణించారు. రైతు రుణమాఫీ పెద్ద బోగస్, రేవంత్ సర్కార్ తీరుతో అన్నదాతలు ఆగమాగమయ్యా రని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుడి సూడి శ్రీనివాస్ రెడ్డి లకావత్ నరసింహా నాయక్ పోరిక గోవింద నాయక్. భూక్య జంపన్న, కిరణ్ సార్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాజీ రైతు బంధు అధ్యక్షులు, అంబంటి వినయ్, పృథ్వీరాజ్ ఉట్ల, కర్ర రవీందర్, తాడూరి రఘు, తాటి కృష్ణ, కాకుల మరి ప్రదీప్ రావు, యలవర్తి శ్రీనివాస్,రమేష్,లకావత్ చందులాల్,గజ్జి ఎలేందర్, అక్కనపల్లి రమేష్, మెర్దుల వెంకన్న, వర్ధన్ చందర్, చర్ల పాండు, ప్రవీణ్ గౌడ్,బి శీను,శ్యామ వెంకట్ రెడ్డి,ఎడవెల్లి వెంకటరెడ్డి, నామ పూర్ణచందర్, తాటికొండ శ్రీనివాస చారి, అజ్మీర సురేష్, మాలోత్ గాంధీ,పోరిక కిరణ్, కుమార్, లంకల రమేష్, పున్నం అజయ్ కుమార్, తేజావత్ సురణ్ సింగ్, లావుడియా ,రామచందర్ సరూప,లకావత్ మమత, చందులాల్, సమ్మక్క, ధరావత్ రాకేష్,చిలుకూరి రాజ్ కుమార్, కత్తుల సారయ్య, నామాల మురళి, వాసం శివాజీ ,ఏకుల ధనుంజయ, సూడి సతీష్,బొజ్జ నరేందర్, సొరపాక లక్ష్మీనారాయణ, జల్లెల కొమురయ్య, చల్లూరి రామకృష్ణ, గుమ్మడి ప్రసాద్,బత్తుల రాణి, రుద్రాపు రాజశేఖర్, సమ్మయ్య, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల నడ్డి విరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం : బీఆర్ఎస్

**పినపాక, సెప్టెంబర్ 03(పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించి రైతులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పినపాక మండలం బయ్యారం అడ్డరోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. రైతుబంధును రైతుభరోసాగా మార్చి నిర్వీర్యం చేశారని, రైతుభరోసా, రుణమాఫీ, వరి బోనస్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్ ఫ్లాప్ అని, రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం..

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఎస్సారెస్పీ కాలువలో రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ వినూత్న నిరసన



**నర్సంపేట, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఉన్న కాకతీయ కాలువల్లో సంవత్సర కాలం మొత్తం సాగునీరు అందగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇదే కాకతీయ కాలువల్లో రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విరుత్న నిరసన కార్లు, వాహనాలు చెక్కర్లు కొడుతూ కోలాటం ఆడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజ కవర్గ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించారు. కాలువల్లో నీరు పారాల్సిన చోట కార్ల కోలాటాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల జేబులు నింపేందుకే కాలువల పనుల పేరుతో ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, రైతులను నట్టేట ముంచుతోందని ముత్తిరెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టి 1000 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం నర్సంపేట నియోజకవర్గం లోని దుగ్గొండి, చెన్నారావుపేట మండలాల్లో డీబీఎం-38 కాలువ వద్ద బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

దుగ్గొండి మండలంలోని శివాజీ నగర్ వద్ద గల ఎస్ఆర్ఎస్పి 38 కాలువలో వరంగల్ జడ్పీ మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ సమక్షంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకిన్ రాజేశ్వరరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం తెలిపి సమావేశ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ రామప్ప--రంగయ్య చెరువు ప్రాజెక్టు, రామప్ప--పాకాల ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. రైతు బీమాను అమలు చేయడంతో పాటు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేపట్టాలని కోరారు. రైతులకు ధాన్యం బోనస్ చెల్లించాలని, రైతుబంధు కింద ఎకరాకు రూ.15 వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు.రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని, రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని అన్నారు. నిరసన కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, బీఆర్ఎస్ యూత్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్, ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్ రెడ్డి, సర్పంచ్ శంకేషు కమలాకర్, కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,మేర్గు రాంబాబు, గుండెకారి రంగారావు, సొసైటీ మాజీ చైర్మన్ ఊరటి మైపాల్ రెడ్డి, సర్పంచులు,ప్రజాప్రతినిధులుతో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో వెయ్యింతల... జోష్

## పాలేరులో మళ్లీ గెలిచేది.. నిలిచేది కాంగ్రెస్సేనన్న శీనన్న



**ఖమ్మం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 1,000 బైకులతో నాయకన్ గూడెం నుంచి కూసుమంచి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓపెన్ టాప్ జీపులో ముందుకు సాగుతూ.. పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కూసుమంచి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు.

### పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలంటూ హెచ్చరిక

ప్రజలు బీఆర్ఎస్ దొరను ఫామ్ హౌస్ కే పరిమితం చేశారనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనపై బీఆర్ ఎస్ నేతలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 3,475 రోజుల వారి పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వం వచ్చాక.. పేదలకు ఇందిరమ్మ ఇళ్లిచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇలా ఎన్నో చేసామని వివరించారు. నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా...తమ పాలనలో చూపామని అన్నారు. అసలు పెద్ద దొరనే ఫామ్ హౌస్‌కు పరిమితం అయ్యాడని, పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలని హితవు పలికారు.

### అభివృద్ధి, సంక్షేమాన్ని పేదల గడపకు చేర్చాం..

ప్రజల దీవెనలతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చి..సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పేదల ఇంటి గడపలకు చేర్చి వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నా మని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, దళిత, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వ లబ్ధి కలిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

### పాలేరులో మళ్ళీ గెలిచేది... నిలిచేది కాంగ్రెస్సే

పాలేరు నియోజకవర్గానికి.. రూ.కోట్లాది నిధులతో ఎంతో చేశామని, భవిష్యత్ లో ఇంకెంతో చేస్తానని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో పాలేరు రిజర్వాయర్ ను తీవ్ర నిర్లక్ష్యం చేశారని, ఇక్కడి రైతులను విస్మరించి మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు నీటిని తరలించారని.. ఇప్పుడు గుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించినట్లుగా.. మాట్లాడడానికి సిగ్గుండాలని తీవ్రంగా హెచ్చరించారు. పాలేరు అంటేనే కాంగ్రెస్ అని, పాలేరు నియోజకవర్గం అంటే తనకు సొంతిల్లు అని, ఎవరెన్ని పొర్లుదండాలు పెట్టినా.. మళ్ళీ ఇక్కడ గెలిచేది, నిలిచేది ముమ్మాటికీ కాంగ్రెస్సే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బజ్జురి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హాఫీజ్ ఉద్దీన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, జూకూరి గోపాలరావు, కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, పాలేరు సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీలకు ఏఐ టూల్‌లో శిక్షణ, ఉపాధి

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్

**ఖమ్మం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీస విద్యార్హతగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టరేట్ రెండవ అంతస్తు, ఎస్-29లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా బల్లేపల్లిలో యూనియన్ బ్యాంక్ పైన గల విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ అని, అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణ, ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9704003002 మొబైల్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటిని కూల్చి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## బాధితులు పోతనబోయిన నాగరాజు

**ఖమ్మం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** రఘునాథపాలెం మండలం ఎంపీడీవో కార్యాలయం పక్కన తమకు చెందిన 1500 గజాల ఇంటి స్థలం ఉంది. సర్వేనెంబర్ 20/ఆ/20/ఇ/20/ఈ లో ఇంటి నెంబర్ 7-173 లో ఇల్లు ఉంది. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు పోతనబోయిన నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ... 2006 నుండి 2026 వరకు నలుగురు వ్యక్తులు వరుస క్రమంలో విక్రయాలు జరిపారని, వాటి లింకు డాక్యుమెంట్లతో పాటు అన్ని అర్హతలు గల డాక్యుమెంట్ తో గత సంవత్సరం 2025లో అట్టి స్థలాన్ని తాము కనుగోలు చేశామని, ఈ స్థలంతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ముద్రబోయిన వెంకటేష్, చిక్కుల రామయ్య, బానోత్ ప్రవీణ్ అలియాస్ బాలు అనే వ్యక్తులు సెప్టెంబర్ 1, 2026న అర్ధరాత్రి జెసిపి సహాయంతో ఇంటిని కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి చంపుతామని బెదిరించారని ఆరోపించారు. జరిగిన ఘటనపై రఘునాథపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశామని, కేసు నమోదు అయినా కూడా వారి ఆగడాలు ఆగడంలేదని నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకుంటున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఈగ పూర్ణ, కేతు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో జన్మాష్టమి వేడుకలు

## గోపికల వేషధారణలో అలరించిన ఫ్రోబెల్ విద్యార్థులు




**గణపురం, సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ముందస్తుగా భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణ, రంగురంగుల అలంకరణలు, ఉత్సాహభరి తమైన ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. కృష్ణ మాట్లాడుతూ... శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు, ధర్మం, నైతిక విలువలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులు పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు మన సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్ పి. శివశంకర్ మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అదేవిధంగా డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్‌రెడ్డి మాట్లాడుతూ జన్మాష్టమి వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి, వారి ఉత్సాహభరిత ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




## లిటిల్ ఫ్లవర్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



**దుగ్గొండి, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి, గోపికల వేషధారణలతో అలరించారు. చిన్నారి కృష్ణుల లీలలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గట్టికొప్పుల విజందర్ పాల్గొని మాట్లాడారు. శ్రావణ లేదా భాద్రపద మాసంలోని బహుళ అష్టమి తిథి నాడు అర్ధరాత్రి 12 గంటలకు దేవకీ వాసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడని ఆయన తెలిపారు. సమాజంలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, ధర్మ పరిరక్షణ కోసం ఈ పండుగను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుని ఆదర్శాలను, ఆయన బోధించిన ధర్మాన్ని అలవరచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కాకతీయ స్కూల్‌లో అట్టహాసంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం), సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు కాకతీయ హైస్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో భక్తిభావం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రదర్శించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, భక్తిగీతాలు, కృష్ణుడి జీవిత విశేషాలను తెలియజేసే కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. పాఠశాల ఆవరణలో చిన్నారుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణాష్టమి ప్రాముఖ్యతను, శ్రీకృష్ణుడి బోధనలు, బాల్య లీలలు, ధర్మం పట్ల ఆయన చూపిన మార్గాన్ని విద్యార్థులకు వివరించారు. పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను చిన్నతనం నుంచే పిల్లలకు పరిచయం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దండు రామచందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# కృష్ణయ్య వేషంలో చిన్నారుల సందడి...

## ఎంజీఎంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు




**గణపురం, సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. విద్యార్థుల కేరింతలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు ధర్మ పరిరక్షణ, అధర్మ నిర్మూలన కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు నేటి తరానికి ఎంతో మార్గదర్శకమని పేర్కొన్నారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిల్వేరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధూకర్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు కృష్ణాష్టమి

**ఏన్కూరు సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** కృష్ణాష్టమి పర్వదినాన్ని నేడు (శుక్రవారం) అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనున్నారు కృష్ణుడు పుట్టినరోజునే కృష్ణాష్టమిగా జరుపుకుంటారు శ్రావణమాసంలో కృష్ణ పక్ష అష్టమి రోజున ఈ పర్వదినాన్ని జరుపుకుంటారు. ధర్మం, ప్రేమ, నిజాయితీ నీ వదలకుండా శ్రీ కృష్ణుడు చెప్పిన ధర్మాన్ని జీవితంలో ఆచరించటమే నిజమైన శ్రీ కృష్ణ జన్మాష్టమి గా చెప్పుకోవ చ్చు. ఈ పర్వదినాన ఊయల కట్టి అందులో శ్రీ కృష్ణుని విగ్రహం పెట్టి ఊపుతారు. సాయంత్రం వేళ పల్లెటూర్లలో ఎత్తుగా ఉట్టి కట్టి కొడతారు. అందరూ ఆనందోత్సాహాలతో ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం గెలుస్తుందనే గొప్ప సందేశాన్ని శ్రీ కృష్ణుని జీవితం మనకు చెపుతుంది.

## శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో గోకులాష్టమి వేడుకలు



**కేసముద్రం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా మరియు గోపికల వేషధారణలతో పాఠశాలకు విచ్చేసి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో సంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర పర్వదినమని, శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు ధర్మం, నైతిక విలువలు, కర్తవ్యనిర్వహణ వంటి అంశాలను శ్రీకృష్ణుని జీవిత చరిత్ర నుంచి నేర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భక్తి గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ



**గణపురం, సెప్టెంబర్ 03 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామానికి చెందిన కలియా సాగర్ ఫోన్ పోయినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ ఐ, బి, అశోక్ గురువారం సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్‌ను బాధితుడికి అప్పగించారు. ఫోన్ తిరిగి రావడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఫోన్ పోయిన వెంటనే పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోయిన, దొంగిలించబడిన ఫోన్లు తిరిగి పొందేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ 2 లక్షలకు పెంచాలి : మల్లేష్



**చిట్యాల, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** కల్యాణ లక్ష్మి పథకం కింద నిరుపేద యువతుల వివాహ కానుకగా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని 2 లక్షలకు పెంచాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ 2014 అక్టోబర్ 2 న ప్రారంభమైన ఈ పథకం పేదవాళ్లకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వాలు ఎటువంటి జాప్యం చేయకుం డా అర్హులకు నిరంతరంగా సాయం అందించాలని ఆయన కోరారు. ప్రస్తుత ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని అమలు చేయలేదు కాబట్టి తులం బంగారానికి బదులు కనీసం ఇంకో లక్ష రూపాయలు కలిపి 2 లక్షలు ఆర్థిక సాయంగా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, సెప్టెంబర్ 3 (పీపుల్స్ డైరీ) :** గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు. పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు భరోసానిస్తూ ఇప్పటివరకు 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 11,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద రూ. 67,000 కోట్లు విడుదల చేశామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అక్కడక్కడా ఉన్న యురియా కొరత సమస్యను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.ల


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com



# ఇక బడి విద్యార్థుల వివరాలు డిజిటలైజేషన్..

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా కేటాయించే ఈ గుర్తింపు ద్వారా అతడి విద్యా ప్రస్థానాన్ని డిజిటల్‌గా అనుసంధానం చేయవచ్చు. ఒకటో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థి ఎక్కడ చదివినా.. అపార్ సంఖ్య ఆధారంగా అతడి విద్యా వివరాలను ఒకేచోట తెలుసుకునే అవకాశం ఉంటుంది.

మూడోది.. ఆధార్ వివరాల నవీకరణ. విద్యార్థుల ఆధార్‌లో బయోమెట్రిక్ వివరాలను ఎప్పటికప్పుడు సరిచేయడం ద్వారా వారు ఉన్నత తరగతులు, కళాశాలల్లోకి వెళ్లినప్పుడు అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవడం సులభమవుతుంది. మరోవైపు.. బడి వయసున్న ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని జూన్ 15 నుంచి చేపట్టింది. ఇందులో భాగంగా మండలాల వారీగా విద్యాశాఖ అధికారులు ఇళ్లకు వెళ్లి, పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి సమీపంలోని బడుల్లో చేర్పించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి బడి వయసున్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# డిటోనేటర్లు కలకలం

(మొదటి పేజీ తరువాయి)

మద్రాస్ రెజిమెంట్‌లో ఈ ఘటన చోటుచేసుకోవటం చర్చకు దారితీయగా.. అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా ఆయుధాల చోరీ కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలోనే డిటోనేటర్లు బయటపడటంతో పోలీసులు దీనిని సీరియస్‌గా తీసుకున్నారు. రెండు ఘటనలకు ఏమైనా సంబంధం ఉందా ? లేదా అవి వేర్వేరు ఘటనలా ? అనే అంశంపైనా దర్యాప్తు కొనసాగుతోంది.



ఇదిలా ఉండగా.. రెండ్రోజుల క్రితం మద్రాస్ రెజిమెంట్‌లోని ఆయుధాలు భద్రపరిచే గది తాళాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టి ఆయుధాలు, మందుగుండు సామగ్రిని అపహరించినట్లు ఆర్మీ అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై ఆర్మీ అధికారుల ఫిర్యాదుతో బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. రక్షణ వ్యవహారాలకు సంబంధించిన కేసు కావడంతో దర్యాప్తు వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో రక్షణ దళాలకు చెందిన శిక్షణ సంస్థలు, వివిధ రెజిమెంట్లు కొనసాగుతున్నాయి. వాటిలో మద్రాస్ రెజిమెంట్ కూడా ఒకటి. ఇక్కడ ఆర్మీ సిబ్బంది ఉపయోగించే ఆయుధాలను భద్రపరిచే ప్రత్యేక విభాగం ఉంది. అనుమతి ఉన్న సిబ్బంది మినహా ఇతరులకు ప్రవేశం ఉండని ఈ ప్రాంతంలో ఆయుధాల గది తాళం పగులగొట్టడం భద్రతా లోపాలపై ప్రశ్నలు లేవనెత్తింది.

# 4వ బెటాలియన్‌లో ఘనంగా ఇంటర్-కంపెనీ స్పోర్ట్స్ మీట్ ముగింపు









**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** మామునూర్‌లోని 4వ బెటాలియన్ ఆవరణలో గత మూడు రోజులుగా ఉత్సాహంగా సాగిన ఇంటర్-కంపెనీ బెటాలియన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026 గురువారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ ముగింపు వేడుకలను బెటాలియన్ కమాండెంట్ ఎన్. వి. సత్య శ్రీనివాస్ రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్స్ బాలయ్య, వీరన్న, రాజేందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, కార్తీక్, రవి,రాజిరెడ్డి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రాంప్రసాద్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రంప్‌కు భారత్ భారీ ఝలక్..!

## డీల్ కావాలంటే కండిషన్లు ఇవే!



**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** భారత్ ను దాదాపు ఏడాది కాలంగా వాణిజ్య ఒప్పందం పేరుతో ఊరిస్తూ వస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు ఇవాళ కేంద్రం భారీ ఝలక్ ఇచ్చింది. ఈ ఒప్పందంపై ఇప్పటివరకూ అమెరికా విధించిన షరతులకు అంగీకరిస్తూ వస్తున్న కేంద్రం.. ఇవాళ తొలిసారి తమ షరతులు చెప్పింది. అంతే కాదు ఈ షరతులకు అంగీకరిస్తేనే వాణిజ్య ఒప్పందం ఖరారు చేస్తామని తేల్చిచెప్పేసింది. న్యూఢిల్లీలో జరిగిన 'లెవరేజింగ్ ఎఫ్‌టీఏస్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్' జాతీయ సదస్సులో వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఈ విషయాన్ని వెల్లడించారు.

అమెరికాతో కుదుర్చుకోబోయే ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ)పై కేంద్ర ప్రభుత్వం ఇవాళ అత్యంత వ్యూహాత్మకమైన నిర్ణయం తీసుకుంది. భారతీయ ఎగుమతిదారులకు అంతర్జాతీయ మార్కెట్లో గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా, ఇతర పోటీ దేశాల కంటే మెరుగైన ప్రాధాన్యత సుంకాలను (ప్రిఫరెన్షియల్ టారిఫ్స్) అమెరికా అంగీకరిస్తేనే ఈ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేస్తామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ వ్యాపార రంగంలో ఇతర దేశాల నుంచి ఎదురవుతున్న పోటీతో పోలిస్తే, అమెరికా భారత్‌కు తక్కువ సుంకాలను లేదా అనుకూలమైన పన్ను రేట్లను అందించిన వెంటనే ఈ ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఖరారు చేస్తామన్నారు. ఆ తర్వాతే పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. భారత్- అమెరికాల మధ్య మార్కెట్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడం, వాణిజ్యపరమైన అడ్డంకులను తొలగించడం ద్వారా ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడమే ఈ ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం ప్రధాన ఉద్దేశం. ఈ సుదీర్ఘ చర్చలు ఎగుమతి రంగంలో భారతీయ వ్యాపారులకు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే అమెరికాకు వెళ్లే దేశీయ ఉత్పత్తులపై పన్నుల భారం తగ్గితేనే ఇక్కడి వ్యాపారాలు పుంజుకుంటాయి. గత జూలైలోనే ఈ ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా పత్రాలు సిద్ధమయ్యాయని, కేవలం కొన్ని సాంకేతిక కారణాల వల్లే సంతకాల ప్రక్రియ ఆలస్యమవుతోందని అమెరికా ఉన్నతాధికారి ఒకరు ప్రకటించారు. ముఖ్యంగా అమెరికా 'సెక్షన్ 301' వాణిజ్య విచారణలే ప్రస్తుత అడ్డంకిగా మారాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఎలాంటి విధానపరమైన భేదాలు లేవని, వచ్చే మూడు నాలుగు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కావొచ్చని అమెరికా అప్పట్లో వెల్లడించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో ఇతర పోటీ దేశాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా మన ఎగుమతిదారులకు స్పష్టమైన సుంకాల ప్రయోజనం దక్కాలని భారత్ పట్టుబడుతోంది.

# అక్రమ కట్టడంపై అధికారుల కొరడా!

(మొదటి పేజీ తరువాయి)



మారింది. నిర్మాణానికి అవసరమైన అనుమతులు లేకపోతే నిర్మాణాన్ని నిలిపివేయడంతో పాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ అనుమతులు ఉన్నప్పటికీ వాటికి విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నట్లయితే సంబంధిత అధికారులు దానిపై కూడా స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

**వార్త వస్తేనే చర్యలా?**

ఇక్కడ మరో కీలక ప్రశ్న తెరపైకి వస్తోంది. నిర్మాణం ప్రారంభమైన సమయంలోనే సంబంధిత అధికారులు తనిఖీలు చేసి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించాల్సి ఉండగా.. వార్తా కథనం వెలువడిన తర్వాతే అధికారులు స్పందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

ప్రజలకు సంబంధించిన నిర్మాణ నిబంధనల విషయంలో అధికారులు ముందస్తు పర్యవేక్షణ చేపట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**నోటీసులతో సరిపెడతారా.. చర్యలు తీసుకుంటారా?**

ప్రస్తుతం అధికారులు నోటీసులు జారీ చేయడంతో తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. నోటీసుకు నిర్మాణదారుడి సమాధానం ఏమిటి? అధికారులు దానిని పరిశీలించి ఏ నిర్ణయం తీసుకుంటారు? నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా? అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

అక్రమ నిర్మాణం నిర్ధారణ అయితే కేవలం నోటీసులతో వ్యవహారాన్ని ముగించకుండా చట్టం, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వార్తా కథనం అధికారులను కదిలించి నోటీసులు జారీ చేయించేలా చేసినప్పటికీ.. అసలు పరీక్ష ఇప్పుడు మొదలైంది. నిబంధనల ఉల్లంఘన జరిగిందని తేలితే తదుపరి చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

# సాఫ్ట్ బాల్ పోటీల్లో రాణించాలి

## హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి



పీపుల్స్‌డైరీ-హనుమకొండ : జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సాఫ్ట్ బాల్ క్రీడాకారులు రాణించాలని హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి కోరారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పిల్లి సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాబేటీ రాజేందర్ ఆదేశాలతో త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న సాఫ్ట్బాల్ సబ్ జూనియర్ మినీ సబ్ జూనియర్ బాలబాలికల పోటీలలో పాల్గొనడానికి జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమాన్ని హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం నిర్వహించారు. ఈ ఎంపికల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారనీ తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ స్టేడియం సాఫ్ట్బాల్ కోచ్ పోలేపాక వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియలో హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుమలత, ఫిజికల్ డైరెక్టర్లు ఏ. సృజన, కుమార్, రాజేశ్వర్, తాబేటి నాగరాజు, శివకుమార్, కిరణ్మయి, రాజేశ్వరి, శోభారాణి, బుస్స రాజు, సందీప్, సీనియర్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అభ్యాస హైస్కూల్లో ఘనంగా ఉట్ల వేడుక...

వరంగల్ సెప్టెంబర్ 3 (పీపుల్స్‌డైరీ) : వరంగల్ నగరంలోని 43వ డివిజన్‌లోని అభ్యాస హై స్కూల్‌లో ఘనంగా ఉట్ల పండుగ వేడుకలు జరిగాయి. శ్రీకృష్ణా అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక అభ్యాస హై స్కూల్ లో పాఠశాల డైరెక్టర్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ఉట్ల పండుగను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అభ్యాస హై స్కూల్ లో ఉట్ల పండుగ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని భగవాన్ శ్రీ కృష్ణ నీ ఆశీసులు ఉంటే ఏ పనైనా తేలికగా జరిగిపోతుందని, మంచి మనసుతో చేసిన పనులు సక్రమంగా జరగడం వారికి సంతోషాలను కలిగిస్తాయని తెలిపారు. విద్యా ఒక్కటే ప్రదానం కాదు దానికి తోడు పండుగల యొక్క ప్రాధాన్యతలను తెలియజేయడం అభ్యాస హై స్కూల్ యొక్క ఆనవాయితీ అని చెప్పారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడం పాఠశాలయొక్క కర్తవ్యం అని ప్రిన్సిపాల్ మండల శిరీష అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి సమ్మయ్య కోల రాము ప్రణయ్ రజినీ భారతి సృజన సుమ యా స్వాతి మనీషా రబ్బానీ పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు ఉట్లు కొట్టిన కార్యక్రమాన్ని చూసి గౌరవ పేరెంట్స్ ఆనందాన్ని పంచుకున్నారు విద్యార్థిని విద్యార్థులు ధరించిన గోపిక కృష్ణ వేషాధారణ అందర్నీ ఆకట్టుకున్నాయి.

